
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 20, ఏప్రిల్ 2026 16 పేజీలు






2లో

## మేడారం ఆలయ పనులలో వేగం పెంచాలి : మంత్రి పొంగులేటి




# ఈ ఎదురు చూపులు.. ఇంకెన్నాళ్లు

### 2021లో మెప్మా ఎడిఎంసి పోస్టుకు నోటిఫికేషన్ జారీ

### నేటి వరకు పోస్టు భర్తీ చేయని వైనం.. ఇప్పటికైనా న్యాయం చేయాలి

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్19,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ మండలకేంద్రంలో 2009లో బుక్ కిపర్‌గా శిక్షణ తీసుకొని 2010లో మహ్మదీయ సమైక్యకు ఆర్.పిగా రాజమణి ఎంపిక కావడం జరిగింది. 2012లో మహబూబాబాద్ మున్సిపాలిటి అయిన తర్వాత అర్బన్ మెప్మా కిందకు వచ్చింది. ఓట్‌సోర్సింగ్ పద్ధతిలో సిఎల్ఆర్‌పిగా డిగ్రీ అర్హతతో వరంగల్ జిల్లాలో అధనపు కలెక్టర్ సమక్షంలో ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక కావడం జరిగింది. అప్పటి సంబందిత ఉన్నతతాధికారి సిఎల్ఆర్‌పి, ఆర్.పిగా రెండు పదవులు చేయకూడదని చెప్పడంతో ఆర్.పిగా మానివేయడం జరిగింద న్నారు. మరల తిరిగి ఆర్.పిగా నియామకానికి ధరఖాస్తు చేసుకోవచ్చని సదరు అధికారి సూచించారు.



2లో

### స్వీయ నియంత్రణ తోనే

## ప్రమాదాల నివారణ



2లో









# స్వీయ నియంత్రణ తోనే రోడ్డు ప్రమాదాల నివారణ : మంత్రి పొంగులేటి

## రోడ్డు భద్రత మన అందరి బాధ్యత : మంత్రి సీతక్క

అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు అందజేత.

నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆవేదన

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచన

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు."అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై, అవగాహన కల్పించేల చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారులు తూచా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు.వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నిర్లక్షం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు. పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని,మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియచేసారు.వేగం వద్దు.. సురక్షిత ప్రయాణం ముద్దు.. మంత్రి సీతక్క.మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాథంలోకి తోయవద్దని, మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ



గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. హెల్మెట్ భారం కాదు... బాధ్యత.. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్టేక్ చేసే సమయంలో కచ్చితంగా కుడివైపు నుంచి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు. హెల్మెట్ భారం కాదని ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించడం బాధ్యతగా గుర్తించాలన్నారు. కారు వంటి వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు.రోడ్డు భద్రత నియమాలును పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశవ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎవరు కూడా రాష్ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మేడారం ఆలయ పనులలో

# వేగం పెంచాలి..

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

అద్భుత సౌకర్యాలతో ప్రాంగణం తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు.

**ములుగు జిల్లా, క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, భక్తులకు మహాద్భుత అనుభూతి కలిగేలా ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.ఆదివారం తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతలను మంత్రి పొంగులేటి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మేడారం హరిత హోటల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు.నాణ్యతలో రాజీ పడవద్దు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్



రెడ్డి.మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం అన్ని పనులను వేగంగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాల్లో రాజీ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆలయ రాతి నిర్మాణాలు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, గద్దెల ప్రాంగణంలో ఫ్లోరింగ్ సమతుల్యం చేయాలని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాల కోసం క్యూలైన్ పక్కన ప్రత్యేక ఆర్చీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో శుభ్రత, పచ్చదనం పెంచుతూ ప్రధాన రహదారుల వెంట మొక్కలు నాటాలని సూచించారు. అవసరమైన సిబ్బందిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు.ఫేజ్2 అభివృద్ధి పనుల కోసం భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధిపై కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి జరిగిన ప్రమాదంపై మంత్రి పొంగులేటి విచారం వ్యక్తం చేశారు. బాలుడి చికిత్స ఖర్చులను ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కృత్రిమ కాలును ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించినట్లు తెలిపారు.ఆలయ నిర్మాణ పనులలో వేగం పెంచాలి. మంత్రి సీతక్క.మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఆలయ పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేసి, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చూడాలని అన్నారు.అనంతరం నార్లపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇంకెన్నాళ్లు ఈ ఎదురుచూపులు..

**2021లో మెప్మా ఎడిఎంసి పోస్టుకు నోటిఫికేషన్ జారీ**

నేటి వరకు పోస్టు భర్తీ చేయని వైనం

ఇప్పటికైనా న్యాయం చేయాలి

బాధితురాలు రాజమణి ఆవేదన

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్19,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ మండలకేంద్రంలో 2009లో బుక్ కిపర్గా శిక్షణ తీసుకొని 2010లో మహ్మదీయ సమైక్యకు ఆర్.పిగా రాజమణి ఎంపిక కావడం జరిగింది. 2012లో మహబూబాబాద్ మున్సిపాలిటి అయిన తర్వాత అర్బన్ మెప్మా కిందకు వచ్చింది. ఓట్సోర్సింగ్ పద్ధతిలో సిఎల్ఆర్పిగా డిగ్రీ అర్హతతో వరంగల్ జిల్లాలో అధనపు కలెక్టర్ సమక్షంలో ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక కావడం జరిగింది. అప్పటి సంబందిత ఉన్నతతాధికారి సిఎల్ఆర్పి, ఆర్.పిగా రెండు పదవులు చేయకూడదని చెప్పడంతో ఆర్.పిగా మానివేయడం జరిగింద న్నారు. మరల తిరిగి ఆర్.పిగా నియామకానికి ధరఖాస్తు చేసుకోవచ్చని సదరు అధికారి సూచించారు. 2015లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉత్తమ సిఎల్ఆర్పిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందని గుర్తుచేశారు. 2012 నుండి 2018వరకు సిఎల్ఆర్పిగా విధులు నిర్వహించాను. ఈ క్రమంలో 2016లో మహబూబాబాద్ జిల్లాగా ఏర్పాటు కాగా జిల్లాకు డిఎంసి పోస్టు మంజూరు కావడంతో నేను ధరఖాస్తు చేసుకున్నాను. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అప్పటి మున్సిపల్ కమిషనర్ సదరు పోస్టును భర్తీ చేయడం జరిగింది. 2018లో నా భర్త అనారోగ్య కారణం వలన సిఎల్ఆర్పిగా విధులు మానివేయగా పట్టణ సమైఖ్య వారు సహృదయంతో మరల ఏ అవకాశం వచ్చిన నాకు అవకాశం ఇస్తామని తీర్మాణం చేసి పత్రాన్ని అందజేశారు. టిఎల్ఆర్పి ఖాళీగా ఉన్నా నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇతరులను నియమించడం జరిగింది. అనేకసార్లు



సంబందిత అధికారులకు ధరఖాస్తు చేసుకున్నా కనీస స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో మెప్మా ఎడిఎంసి పోస్టుకు నోటిఫికేషన్ జారీ చేయగా ధరఖాస్తు చేసుకోగా నేటి వరకు అట్టి నోటిఫికేషన్కు ఇంటర్వ్యూకు నోచుకోలేదని దీని వెనుక కారణం ఎంటని ఆమె ప్రశ్నించారు. నాటి నుండి అనేకసార్లు సంబందిత అధికారులకు వినతులను అందజేసినా కనీసం స్పందించకపోవడం బాధాకరమని ఆమె అన్నారు. అయితే కుటుంబ బారం కావడంతో తిరిగి ఆర్.పిగా చేసుకుందామని సంబందిత అధికారిని పలుమార్లు వినతులు అందజేసినా కనీసం నాకు ఆర్.పి ఆన్లైన్ కాకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సమాఖ్యకు సహాయకురాలిగా విధులు నిర్వహిస్తున్నానని, ఇప్ప టికైనా సంబందిత అధికారులు స్పందించి నాకు కుటుంబాన్ని పోషిం చుకోవడం కొరకు ఆర్.పిగా అయినా నియమించాలని కోరుతున్నారు.

**-మెప్మా డిఎంసి వివరణ :** ఇట్టి విషయంపై వివరణ కొరకు డిఎంసి అధికారిణికి ఫోన్ చేయగా ఫోన్లో అందుబాటులోకి రాలేదు.

## కొండగట్టులో అభివృద్ధి కోసం

# అంజన్న భక్తుల అల్టిమేటం !

సదుపాయాల లేమి పై భక్తుల అసంతృప్తి

అభివృద్ధి జరగనప్పుడు హుండీలో డబ్బులు వేయమని హెచ్చరిక

కలకలం రేపిన అంజన్న భక్తుల లేఖాస్త్రం!

**మల్యాల/ ప్రభాతవార్త :** కొలిచే భక్తుల కొంగు బంగారం కోరిన వరాలిచ్చే కొండగట్టు అంజన్న సన్నిధిలో మోలిక సదుపాయాలు లేక భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంద ని ఓ భక్తుడు తమ దస్తూరితో కూడిన లేఖాస్త్రాన్ని సంధించాడు, ఈ లేఖ ఆలయ ఉండే ఆదాయం లెక్కింపు సందర్భంగా బయటపడడం వైరల్ కావడం కలకలం సృష్టించింది, కొండగట్టు అంజన్న ఆదాయానికి భక్తుల ద్వారా ఎంతో ఆదాయం వస్తున్న కూడా ఇక్కడ కనీస సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నట్లు పేర్కొన్నారు, ముఖ్యంగా శుభ్రత, మోలిక సదుపాయాలు కూడా లేవని , కోనేరు వద్ద పరిశుభ్రత కరువైందని, ఆలయ పరిసరాల్లో కూడా పరిశుభ్రత లేకపోవడం అసౌకర్యానికి గురవుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు, అంతేకాకుండా భక్తులకు మరుగుదొడ్లు తగినన్ని లేకపోవడం ఉన్నవాటి శుభ్రత లేక కంప కొడుతున్నాయని, పరిసరాల్లో శుభ్రత లేక కనీసం నడవడానికి కూడా ఇబ్బందిగా మారిందని, ఆలయం తరఫున భక్తులకు తాగు రెడ్డి సదుపాయం కోనేరు వద్ద శుభ్రత మరుగుదొడ్లు తగినన్ని ఏర్పాటు చేసి మోలిక వసతులను కల్పించాలని ఈ సందర్భంగా అధికారులను వేడుకున్నాడు, అంతేకాకుండా ఆలయంలో పూర్తిస్థాయిలో భక్తులకు సదుపాయాలు కల్పించేంతవరకు హుండీలో డబ్బులు వేయడం నిలిపివేసి, అదే డబ్బులతో గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల అభివృద్ధికి వినియోగించుకుంటామని కూడా అల్టిమ్నేటఇవ్వడం కోస మెరుపు!, హనుమాన్ భక్తుల పేరిట ఈ లేఖ హుండీలో వేసి తన ఆవేదన ను వెల్లపోసుకున్నారు,

# దివిటిపల్లిలో హత్యాయత్నం.. పక్కా స్కెచ్‌తోనే దాడి

వర్ధన్నపేట/ఏప్రిల్ 19 ప్రభాత వా

వర్ధన్నపేట మండలం దివిటిపల్లి గ్రామంలో శనివారం పట్టపగలే హత్య యత్నానికి పాల్పడ్డారు దుండగులు, దొడ్లబండ ప్రాంతానికి చెందిన న్యాయం రవీందర్ రెడ్డిపై ముగ్గురు గుర్తుతెలియని దుండగులు కత్తి తో విచక్షణా రహితంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన మండల వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించడమే కాకుండా, గ్రామస్తులను భయాందోళనలకు గురిచేసింది.వివరాల్లోకి వెళితే న్యాయం రవీందర్ రెడ్డి అనే వ్యక్తి తనకు జీతం ఉన్న వ్యక్తితో రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా దొడ్లబండ శివారులోని వ్యవసాయ క్షేత్రాల వద్ద గొర్రెలను మేపుతున్నారు. జనం తక్కువగా ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకున్న ముగ్గురు అగంతకులు ఒకే బైక్‌పై అక్కడకు చేరుకొని బైక్ దిగిన వెంటనే నిందితులు రవీందర్ రెడ్డి పై పిడిగుద్దులతో దాడికి చేస్తుండగా తప్పించుకొని పరిగెత్తుతున్న రవీందర్ రెడ్డి ని మరో వ్యక్తి వేట కొడవలితో(కత్తి) తో రవీందర్ రెడ్డిపై దాడికి దిగారు. తన ప్రాణాలను కాపాడుకునేందుకు ఆయన మెడపై కత్తితో దాడి చేసి నరికారని వర్ధన్నపేట జీతం ఉన్న వ్యక్తి నరేష్ తెలిపారు. నివాస సముదాయాలకు దగ్గరలోనే ఈ ఘటన జరగడంతో, రవీందర్ రెడ్డి కేకలు విన్న స్థానికులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. జనం వస్తున్నారని గమనించిన హంతకులు వెంటనే అక్కడి నుంచి పారిపోయారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.

**పాత కక్షలే కారణమా?**

ఈ దారుణానికి వెనుక బలమైన కారణాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి రవీందర్ రెడ్డి ఏ సమయంలో ఎక్కడ ఉంటారో నిందితులకు ముందే తెలుసు. దీన్ని బట్టి చూస్తే కొన్ని రోజులుగా నిందితులు ఆయన కదలికలపై నిఘా పెట్టి మరి దాడి చేసిన. ఆయుధాలతో సిద్ధంగా వచ్చి, ప్రతిఘటించినా వదలకుండా వెంటాడటం చూస్తుంటే.. ఆయనను చంపడానికే వచ్చినట్లు స్పష్టంగా తెలుస్తుంది. న్యాయం రవీందర్ రెడ్డే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట



సీఐ శ్రీనివాస్ రావు, ఎస్.ఐ సాయిబాబు, తీవ్ర గాయాలపాలైన రవీందర్ రెడ్డిని వెంటనే అంబులెన్స్ లో వరంగల్ రంగం తరలించి. మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన మృత్యువుతో పోరాడుతున్నారని కేసు నమోదు చేసుకొని

# నిడిగొండ కురుమగూడెంలో చోరీ

**- బంగారం, వెండి, నగదు అపహరణ**

రఘునాథపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలం నిడిగొండలోని కురుమగూడెంలో శనివారం రాత్రి దొంగలు ఓ ఇంట్లో చొరబడి మూడున్నర తులాల బంగారం, కొంత వెండి పదివేల నగదు అపహరించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామశివారులో గల కురుమ గూడెంలోని మాల మల్లేష్ వేసవి కాలం కావడంతో మండుతున్న ఎండలకు ఉక్క పోత భరించలేక అతను తన ఇంటికి తాళంవేసి దాబాపై పడుకున్నాడు. ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని దొంగలు శనివారంరాత్రి అతని ఇంట్లోకి చొరబడి ఇంట్లో దాచిపెట్టుకున్న మూడున్నర తులాల బంగారం, కొంత వెండి, నగదు అపహరించారు. తెల్లవారుజామున మల్లేష్ కిందకి దిగిచూడగా ఇంటి తాళంతీసి ఉండటంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా దొంగతనం జరిగినట్టు అతను గుర్తించారు. వెంటనే అతను బీరువా తెరిచి చూడగా అందులో దాచుకున్న బంగారం, వెండి నగదు చోరీకి గురైనట్టు అతను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరుపై బాధితుల నుండి వివరాలు అడిగి



తెలుసుకున్నారు. దీనిపై బాధితుడు మల్లేష్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ డి.నరేష్ యాదవ్ తెలిపారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు రాత్రి వేళలో పెట్రోలింగ్ ముమ్మరం చేసి దొంగతనాలు జరుగకుండా అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధికి రూ.1.65లక్షల విరాళం అందచేత

బచ్చన్నపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :

బొనకొల్లూరు గ్రామాభివృద్ధి కోసం మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి రూ.1.65 లక్షల విరాళం అందించినట్లు బోనకొల్లూరు గ్రామ సర్పంచ్ చిక్కుడు కల్పనకృష్ణ తెలిపారు. బచ్చన్నపేట మండలం బోనకొల్లూరు గ్రామంలో వెలసిన దైవచింతన, సేవానిరతి మరోసారి వెల్లడైంది. గ్రామంలో అత్యంత వైభవంగా జరగబోతున్న బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవం ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం ప్రముఖదాత మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి భారీ ఆర్థికసాయాన్ని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ చిక్కుడు కల్పన కృష్ణ, గ్రామ పెద్దల సమక్షంలో వెంకటేశ్వర రెడ్డి విరాళాల చెక్కులను అందజేశారు. గ్రామబొడ్రాయి పండుగ నిర్వహణ కోసం రూ.ఒకలక్ష రూపాయలు, గ్రామస్తుల తాగునీటి అవసరాల



దృష్ట్యా వాటర్ ప్లాంట్ మరమ్మత్తుల కోసం రూ.45వేలు, ఎల్లమ్మ గుడి నిర్మాణ పనుల నిమిత్తం రూ.20వేలు విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన ఊరికి, ఇక్కడి ప్రజలకు నా వంతు సహాయం అందించడం నాకు ఎంతో సంతృప్తినిస్తుందని, ప్రజాసేవలో, దైవ కార్యాల్లో పాలుపంచుకోవడం నా అదృష్టం అని, గ్రామస్తులు ఎప్పుడు కోరినా వారి సేవకు నేను సిద్ధంగా ఉంటానని తెలిపారు. అనంతరం గ్రామస్తులు దాతను శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలింపూర్ మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు చిక్కుడు రవీందర్, ఉపసర్పంచ్ పల్లపు శ్రీనివాస్, వార్డు సభ్యులు బోదాసు శ్రీనివాస్, చేర్యాల స్వామి చేర్యాల నారాయణ, బోదాసు రమేష్, బియ్య నరేష్, ముల్లా ఆయాలం, తేలు నరేష్, బోడపట్ల పరశురాములు, బోదాసు శేఖర్, పల్లపు సిద్ధమ్మ, బోదాసు నాగరాజు, దయ్యాల కొండయ్య, బోదాసు శివయ్య, కేసిరెడ్డిపల్లికి చెందిన బందెల రాజు, బాలరాజు గౌడ్, భాస్కర్, తిరుపతి, ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ రక్షణకై హిందూ సమ్మేళనం

తరిగొప్పుల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :

ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాల వేడుకల్లో భాగంగా తరిగొప్పుల మండలకేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో నిర్వహించిన హిందూసమ్మేళన కార్యక్రమం కమిటీ అధ్యక్షుడు మాశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల ప్రధాన కూడలిమీదుగా పలువీధుల మీదుగా వేడుక ప్రాంగణంవరకు సమ్మేళన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన వక్తలు రమేష్ గిరి మహరాజ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భార్గవి కళ్యాణీలు పాల్గొని భారత




సంస్కృతి సాంప్రదాయాల విశిష్టత గొప్పతనం వివరిస్తూ, హిందువు లందరూ ఆచార వ్యవహారాలను కట్టుబాట్లను భావితరాలకు మార్గదర్శకం అయ్యేలా ఆచరించాలని, ఈరోజు ప్రపంచం అంతా భారతదేశం వైపు చూడడానికి కారణం హిందూ శక్తియే అన్నారు. హిందూసమాజం పట్ల గౌరవం, స్వధర్మం పట్ల అంకితభావం, సేవాగుణం పెంపొందించుకునేందుకు హిందూ సమాజాన్ని సన్నద్ధం చేయవలసిన అవసరం ప్రతీఒక్కరిపై ఉన్నదని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, హిందూ బంధువులు, పలువురు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం



నల్లబెల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ పేర్కొన్నారు. మండలంలోని గుండ్లపాడు గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మంజూరి అయిన సిసి రోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చరణ్ సింగ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం తోపాటు గ్రామాల లో మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో నియోజకవర్గ రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, కదుల కట్టయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, ఎన్ఎస్‌యుఐ డివిజన్ అధ్యక్షుడు బేతి భరత్, నాయకులు మాజీ సర్పంచ్ పదాల భాగ్యశ్రీ, బత్తిని మల్లయ్య, అఖిల్, శివకోటి, పోగుల కుమారస్వామి, కేలోతు రాజు, కాసిం, సునీల్, కార్తీక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ



చెన్నారావుపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా ట్రైబల్ జర్నలిస్టు అధ్యక్షుడు జాటోతు యాకుబ్ తండ్రి హర్యనాయక్ అనారోగ్యం తో మృతిచెందగా మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి డా.తుప్పటి నర్సింహస్వామి, డా.నాగంపల్లి కిరణ్‌కుమార్, ఆర్‌యంపి, పియంపి, రాష్ట్ర అధికార ప్రతినిధి డా.గాదెం సురేష్ యాదవ్‌లు వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.




# రైతులను తప్పుదారి పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న

మంథని ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మార్కెట్ యార్డులో కి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ చేసే తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న తెలిపారు. ఆదివారం మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెంకన్న కొనియాడారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కలెక్టర్ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతుల పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి మద్దతు ధరను అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లుల వద్ద తరుగు పేరుతో జరిగిన దోపిడీకి ఈ ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందని, మిల్లుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుంటే, ఓర్వలేక ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం పెట్టుబడి సహాయం, రైతు బీమా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సోమవారం కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు మంథని నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లు మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎండీ అంకుస్, రేగళ్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, రావికంటి వెంకటేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కాంగ్రెస్ నాయకులు మబ్బు తిరుపతి గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నేడు ప్రజావాణి రద్దు

**కలెక్టరేట్‌కు రావొద్దని ప్రజలకు కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చేందుకు సోమవారం కలెక్టరేట్‌కు ఎవరూ రావొద్దని, ప్రజలు ఈ మార్పును గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు. తిరిగి యథావిధిగా ప్రజావాణి ఎప్పుడు నిర్వహించేది తదుపరి ప్రకటనలో వెల్లడిస్తామని ఆయన వివరించారు.

## శతజయంతి ఉత్సవాలు

చిన్నగూడూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలం విస్సంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సంకినేని వెంకటేశ్వర రావు, మంగపతిరావుల తల్లి సంకినేని రంగ నాయకమ్మ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, గుడిపూడి నవీన్‌రావు, ముత్యం వెంకన్న, పాషా, రాంసింగ్, ప్రభాకర్ రావు, వెంగళరావు, చెన్నారెడ్డి, దేవేందర్ రావు, శ్రీను, లింగమూర్తి, మహేష్, రమేష్, లింగం, ఆయూబ్‌పాషా, యాకయ్య, కృష్ణ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు

రామగిరి ప్రభాతవార్త:

పలువురు కాంగ్రెస్ నాయకులు వైనాల రాజయ్య పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పెద్దనాన్న ఐకెపి సీసీ వైనాల బాపు తండ్రి వైనాల రాజయ్య ఆదివారం అనారోగ్యం కారణంగా మరణించారు. వారి స్వగ్రామం అయినా కమాన్ పూర్ మండలం జూలపల్లికి వెళ్ళిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షుడు తోట చంద్రయ్య , మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి , మాజీ ఎంపిటీసీ ముస్త్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిద్ధం మురళీ కృష్ణ, గుగులోత్ ప్రవీణ్, ఆరెల్లి శ్రీనివాస్, లు వైనాల రాజును, వైనాల బాపును పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

## నేడు సింగిరెడ్డిపల్లెలో భూలక్ష్మి మా లక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని సింగిరెడ్డి పల్లె గ్రామంలో సోమవారం భూలక్ష్మి మహాలక్ష్మి సహిత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ తాండ్ర యమునా శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ ఏలువాక ఓదెలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధిక సంఖ్యలో భక్తులు హాజరుకావాలని అలాగే 21 తేదీన సల్ల అంబలి దేవుడికి సమర్పణ, 22 తేదీన పోచమ్మ కొలువు 23 తేదీన బలిదానం ఉంటుందని కావున అధిక సంఖ్యలో భక్త జనులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బూడిద గణేష్ కోరారు. ఆదివారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంథనిలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మంథనిలోని అన్ని కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన మహాలక్ష్మి స్కీంను ఆర్టీసీ కార్మికులు విజయవంతం చేస్తున్నారని, ఈ క్రమంలో వారు అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. సమ్మె కార్మికుల హక్కు అని, దానిని నిర్వీర్యం చేసే చర్యలు ప్రభుత్వం విడనాడాలని అన్నారు .విద్యుత్ బస్సుల పేరుతో కార్మికులను ఇతర రీజియన్లకు పంపే చర్యలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వేల్పుల సురేష్ , కార్మిక సంఘం నాయకులు సర్వర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌డి సాధించిన జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ నరహరి



రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో గల మంథని జేఎన్టీయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న నరహరి అజ్మీర పీహెచ్డీ పట్టా పొందారు. కాకతీయ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ వి భాగం నుండి నరహరి అజ్మీరకు పీహెచ్.డి లభించింది. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుండి నర హరి అజ్మీర పీహెచ్.డి పట్టా పొందారు. డా. పి. కామాక్షి మార్గ దర్శకత్వంలో ఆయన పరిశోధన పూర్తి చేశారు. డీప్ లెర్నింగ్ విధానాలను ఉపయోగించి ప్రొడక్ట్ రివ్యూల ఆధారంగా భావ విశ్లేషణ ( సెంటిమెంట్ అనాలసిస్) అనే అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధన కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్), సహజ భాషా ప్రక్రియ (న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్) రంగాలకు సంబంధించినది. నర్సంపేట మండలం, కమ్మపల్లి గ్రామంలోని చెక్రం తండాకు చెందిన నరహరి అజ్మీర, సాధారణ రైతు కుటుంబానికి చెందినవారు. ఆయన తల్లిదండ్రులు అజ్మీర నర్సయ్య, చిలకమ్మ ఉన్నారు. ప్రస్తుతం జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మంథని లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా తన గైడ్ డా. పి. కామాక్షి కి, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ప్రిన్సిపల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ వారికి కృతజ్ఞతలు తెలి పారు. అలాగే తన తల్లి దండ్రులు అజ్మీరా నర్సయ్య, చిలకమ్మ మరియు భార్య కల్పనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సహ చరులు, మిత్రులు ఆయనను అభినందించారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధికి దోహద పడాలి

-సర్పంచ్ మంజుల శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త:



మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధికి దోహద పడాలని చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ అన్నారు. స్వయం సహాయక సంఘాల్లో మహిళలు వ్యాపార వేత్తలుగా చేయాలనే లక్ష్యంతో మంత్రి శ్రీధర్ బాబు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమం లో భాగంగా ఆదివారం రామగిరి మండలం, చందనాపూర్ గ్రామంలో , ఫ్యాషన్ శిక్షణ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కొండా మంజులా శ్రీనివాస్ పటేల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పరచడమే మంత్రి శ్రీధర్ బాబు ఆశయం అని మహిళా సంఘాలు అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. స్వయంగా మహిళలు శిక్షణ పూర్తి చేసి అనంతరం లోనే వ్యాపార వేత్తలు గా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ మండల కన్వీనర్ పేరాల మహేశ్వరరావు, ఉప సర్పంచ్ రజిత రామ్ చందర్ ,సి.ఓ. రాజేశ్వరి. బాపు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరగాలి

## - ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

**తరిగొప్పుల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌలిక వసతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని సూచించారు. కేంద్రాల్లో తాడిపత్రిలు, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు.



ధాన్యం తేమశాతాన్ని తప్పనిసరిగా పరీక్షించాలని సూచించారు. అలాగే రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఎండల తీవ్రతఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం



కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో తాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవో విధులకు ఆటంకం కలిగించిన జేసురాజుపై చర్యలు తీసుకోవాలి

## - పాఠశాల పర్మీషన్ రద్దుచేయాలి
## - డీటీఎఫ్ జనగామ జిల్లాశాఖ

**దేవరుప్పుల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండల విద్యాశాఖ అధికారి జి.కళావతిపై దాడిచేసి సెల్‌ఫోన్ లాక్కొని బెదిరించిన బాలయేసు ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ జనగామ జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి.షరీఫ్, ఇప్ప రాంరెడ్డి డిమాండ్ చేశారు. దేవరుప్పుల మండలకేంద్రంలో ఆదివారం పాఠశాలలు నడుస్తున్నట్లు తెలుసుకున్న మండల విద్యాశాఖాధికారి జి. కళావతి బాలయేసు ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలను సందర్శించి తరగతులు నిర్వహించబడుతున్న విషయాన్ని తెలుసుకుంటున్న సమయంలో పాఠశాల కరస్పాండెంట్ జేసు రాజు దుర్భాషలాడుతూ, సెల్ఫోన్ లాక్కొని బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎంఈఓ తో వచ్చిన సిఆర్‌పి ఫోన్ కూడా లాక్కొని బెదిరించారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో పాఠశాలను నడపడమే కాకుండా, మండల విద్యాశాఖాధికారి విధులకు ఆటంకం కలిగించిన బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసు రాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పాఠశాల పర్మిషన్ రద్దుచేయాలని వారు కోరారు.

# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**చిల్పూర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం చిల్పూర్ మండలం మల్కాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, 60లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, మహిళా కమ్యూనిటీ భవనంతో పాటు ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామం ప్రత్యేకత కలిగిన గ్రామం అని, రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం అని తెలిపారు. మల్కాపూర్ గ్రామాన్ని



అన్నిరకాలుగా అభివృద్ధిచేసే బాధ్యత నాదన్నారు. గ్రామానికి మరో 40లక్షల సిసి రోడ్లు మంజూరు చేస్తానని తెలిపారు. గండి రామారం లిఫ్ట్-1 పనులను పూర్తిచేసి జులై నెలనాటికి మల్కాపూర్ పెద్ద చెరువును గోదావరి జలాలతో నింపుతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందించడమే నా సంకల్పం అని స్పష్టంచేశారు. ప్రతీది రాజకీయం చేయవద్దని పనిచేసే వారిని ప్రోత్సాహించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏడవెల్లి లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూలూకుంట్ల లావణ్య, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఉపసర్పంచ్ పసుల వెంకటేష్, మార్కెట్ డైరెక్ట్ యశ్వంత్‌రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, పొలాపెల్లి రంజిత్‌రెడ్డి, బొమ్మశాట్టి బాలరాజు, నీల కర్ణాకర్, వ్యవసాయ శాఖ, హౌసింగ్ శాఖ అధికారులు, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడివో రఘరామకృష్ణ, డీపీఎం తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**నర్మెట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

హనుమంతపూర్ లోఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌళిక వసతులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్‌విధానం అమలులో ఉందాఅనే అంశాన్ని పర్యవేక్షిస్తూ నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని సూచించారు. కేంద్రాలలో గోనె సంచులు సరిపడా అందుబాటులో



ఉన్నాయా అని,ధాన్యం తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించాలని సూచించారు. అలాగే రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో తాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉద్యమ సమితి ఉమ్మడిజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యాకన్న

**దేవరుప్పుల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కడవెండి గ్రామానికి చెందిన కాశ బోయిన యాకన్న నియమితులయ్యారు. రాష్ట్ర ఉద్యమ సమితి వ్యవస్థాపకులు సందెల సునీల్ ఆదివారంపత్రాన్ని జారీచేశారు. ఆయన సేవ లకు గుర్తింపుగా ఈ అవకాశం కల్పించినట్లు తెలిపారు.

# కళాకారులను ప్రోత్సహించడం మన బాధ్యత



**జనగామ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

సమాజ ఉన్నతికి పాటుపడే నిస్వార్థ పరులు కవులు కళాకారులను వారిని ప్రోత్సహించడం మన బాధ్యత అని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోగల సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో జనగామ జిల్లా కవులు, కళాకారుల ఐక్యవేదిక ఏడవ వార్షికోత్సవ సమావేశం కవులు, కళాకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జి.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి హాజరయ్యారు. ఈసందర్భంగా నామోజు బాలాచారి మాట్లాడుతూ కవులు కళాకారుల కలయిక అనేది ఒక అపూర్వ ఘట్టమని, వీరిని ఏకతాటికి తీసుకొచ్చి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప కార్యక్రమం అన్నారు. సమాజ ఉన్నతికి పాటుపడే నిస్వార్థపరులు కవులు కళాకారులని, వారిని ప్రోత్సహించడం మన బాధ్యత అన్నారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ కవితల పోటీలలో గెలుపొందిన ఐదుగురు విజేతలకు నగదు పారితోషకం, ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందచేసి శాలువాలతో సత్కరించారు. సమావేశంలో కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య సెఫ్టీ కిట్ల శిక్షణ

**దేవరుప్పుల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం, కడవెండి, రంబోజిగూడెం గ్రామాలలో ఆదివారం గీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీకిట్లపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ రావు, జిల్లా కోఆర్డినేటర్ బాల్న వెంకటయ్య హాజరయ్యారు. అన్ని వృత్తుల కంటే ప్రమాదకరమైంది కల్లుగీత వృత్తిఅని వారు వివరించారు. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లాలో 2300మంది గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేసినట్టు వారు వెల్లడించారు. గీత కార్మికులందరూ కాటమయ్య కిట్లను వాడాలని దానివల్ల ఎలాంటి ప్రమాదం ఉండాలని సూచించారు. కిట్టు వాడటంవల్ల ఎలాంటి ప్రమాదాలు జరగవు అని, కుటుంబాలకు కార్మికులు అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో రామోజీ గూడెం సర్పంచ్ పరిధిలో ధనలక్ష్మీ భాస్కర్, ట్రైనర్ వడ్లకొండ వెంకటేష్, మొలుగూరి సంతోష్ కుమార్, గైని సోమయ్య, అంజయ్య, గుర్రం అశోక్, బండి నవీన్, పరిధుల శశి, ఉప్పునూతల స్వరూప, గైని పద్మ, గిలకత్తుల సోమలక్ష్మి, సోమలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన జీఈఎస్ఎస్ సభ్యులు



**బచ్చన్నపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు కోలా సత్యనారాయణ గౌడ్ ఇటీవల తాడిచెట్టు పైనుంచి పడి ప్రమాదవశాత్తు మృతిచెందడం పట్ల గౌడ ఎంప్లాయిస్ సర్వీస్ సొసైటీ (జిఈఎస్ఎస్) చేర్యాల సబ్ డివిజన్ కమిటీ సంతాపం వ్యక్తంచేసింది. ఈసందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను ఆదివారం జిఈఎస్ఎస్ ప్రతినిధులు పరామర్శించి సొసైటీ తరపున తక్షణ సాయంగా రూ.5వేలు అందజేశారు. కష్టకాలంలో గీత కార్మికుల కుటుంబాలకు అండగా ఉండటమే సొసైటీ ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఇఎస్ఎస్ అధ్యక్షులు అంబాల వెంకటేష్‌గౌడ్, ఆర్థిక కార్యదర్శి అంబటి సిద్దయ్యగౌడ్, గౌరవ అధ్యక్షులు బూరుగు సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు ముసినీ వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

## రైతులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వ లక్ష్యం

**భూక్య సుమలత సర్పంచ్ పసర గ్రామపంచాయతీ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** రైతులు ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వ లక్ష్యమని, రైతులఆర్థిక అభివృద్ధిని,రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటుందని, పసర సర్పంచ్ భూక్య సుమలత అన్నారు. ఆదివారం పసర గ్రామపంచాయతీ పరిధిలో పసర నాగారం శ్వేతాంజలి రాంపూర్ వెన్నెల గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో,ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సుమలత, ఏ.పీ.ఎం. సీతారాం తో కలిసి, వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ,రైతు పండించిన పంటను మధ్య దళారీలకు విక్రయించకుండా నష్టపోకుండా ఉండే విధంగా గ్యారంటీ తో డబ్బులు ఖాతాలో జమ చేసే విధంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి సిసి సుభాషి, వి,వో, ఏ, లు,రవళి,విజయశ్రీ, రమణమ్మ, యాస పూలమ్మ, తేనె మాధవి, సువర్ణ పయనం శ్రీలత,రైతులు,వెంకన్న,లింగయ్య ఐలయ్య, నాగిరెడ్డి,శ్రీనివాస్, బాలస్వామి, పట్ట వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వీరారెడ్డి, కుంట్ల సాయిలు, నాగరాజు,లు రైతులు పాల్గొన్నారు.

## మండలంలో సందడి చేసిన వలస కొంగులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

ఆదివారం నాడు గోవిందరావుపేట మండలంలో 163వ జాతీయ రహదారిని ఆనుకుని గోవిందరావుపేట గ్రామం దాటగానే ఒక రైతు పొలంలో రహదారి వెంట వెళ్తున్న వాళ్లను ఆకర్షించే ఒక వింతైన దృశ్యం కళ్ళను కట్టిపడేసింది. గోవిందరావుపేట గ్రామం దాటగానే పస్రా కు వెళ్ళే క్రమంలో ఒక రైతు పొలంలో వరి కోసి,కోసిన పొలాన్ని నాన బెట్టి, దుక్కి దున్నించిన ఆ పొలంలో మిట్ట మధ్యాహ్నం రెండు గంటల సమయాన ఎక్కడి నుండో వలస వచ్చిన నల్ల జాతి కొంగలు అనేకంగా గుంపులు గుంపులుగా ఆ పొలంలో వాలి కీటకములను ఏరుకొని తింటున్నాయి. గుంపులు గుంపులుగా



ఉన్న కొంగలను చూసి రహదారి మీద వెళ్తున్న ప్రజలు ఆగి మరి ఆ వింతైన దృశ్యాన్ని చూసి ప్రజలు ముగ్ధులు అయినారు. ఎప్పుడు ఈ పరిసరాలో కనబడని కొంగలు కొత్తగా గుంపులు గుంపులు పొలం నిండా వాలి ఉండే సరికి ఆ దృశ్యం చూపరులను అందరినీ ఆకర్షించినాది.

## కోగిల మహేష్ స్థాయికి మించిన మాటలు మాట్లాడటం మానుకో

**మంగపేట ఏప్రిల్19, ప్రభాతవార్త.**

బీ ఆర్ ఎస్ నాయకులు కోగిల మహేష్ ములుగు డెవలప్ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పడానికి సిగ్గుచేటుగా ఉంది మల్లంపల్లి మండలని జేడీ మల్లంపల్లి గా మార్చింది సీతక్క కాదా మీ బీఆర్ఎస్ నాయకులే సీతక్కను గౌరవంతో పాదాభివందనం చేసింది నిజంగా నీకు కనబడడం లేదా? ములుగు మున్సిపాలిటీ ఎలక్షన్ చేసింది సీతక్క కాదా? మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ని మీ పార్టీ నాయకులు అడ్డుకొని ములుగు ఘట్టమ సాక్షిగా నిలదీసి అభివృద్ధికై చేయాలని మాట్లాడింది గుర్తులేదా? గుండాలు రౌడీలు అంటూ కాంగ్రెస్ నాయకుల పై అరిస్తే ఊరుకోము. అసలైన రౌడీలు మీరే కదా పోచంపల్లి శ్రీనివాస్ ఇసుక అక్రమ దందా గురించి మీడియా బయట పెడితే మీడియా వ్యక్తుల్ని కారులో నుంచి మరీ బయటకు తీసుకువచ్చి ములుగు పోలీస్ స్టేషన్ ముందు కొట్టిన వ్యక్తివి నువ్వు కాదా రౌడీలు అంటున్నావు భూపాలపల్లి లో భార్య భర్త లాయర్లను కాళేశ్వరం ప్రాజెక్టు మీద జరిగిన అవినీతి కుంభకోణాన్ని బయట పెట్టాలని చూసినా వారిని పట్టపగలే నడిరోడ్డు మీద చంపిన ఘనత మీది కాదా? ఆర్థిక ఇబ్బందులు కుటుంబ కలహాలతో చనిపోయిన వ్యక్తుల దగ్గరికి వెళ్లి శవ రాజకీయాలు చేస్తూ స్వయంగా బీఆర్ఎస్ నాయకులు మమ్మల్ని ఇలా చేశారని వారి కుటుంబాల సైతం బయటపెట్టిన నిజాలు వాస్తవాలు కాద్వ్యయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలం వచ్చి 100 కోట్ల ప్రణాళికతో నిధులు మంజూరు చేస్తున్నామని ఎటునాగారం ఐటిడిఏ లో మీటింగ్ పెట్టి ములుగు కు రూపాయలు 50 కోట్లు ఇస్తామని ప్రకటన చేసింది ఎలక్షన్స్ స్టంట్ కోసం కాదా పేపర్ల మీద ప్రకటనలో చేసి నిధులు ఇవ్వకుండా అభివృద్ధి చేశామని చెప్పుకోవడానికి సిగ్గు అనిపించడం లేదాఅని జంగం భానుచందర్ విమర్శించారు. మేడారం అభివృద్ధికై వందల కోట్లు రిలీజ్ చేశామని చెప్పుకున్నారు అప్పుడు కనిపించని అభివృద్ధి ఇప్పుడు



కనబడడం లేదా మేడారంలో రైతుల బాధలు చూడలేక గోదావరి పరివాహ ప్రాంతంలోని రైతులు కోతలకు గురై నాటి నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు వచ్చి చూసినా కానీ ఒక్క రూపాయి కూడా కరకట్ట నిర్మాణానికి మంజూరు చేయలేదు ఇప్పుడు కరకట్ట నిర్మాణం నీకు కనబడడం లేదా ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ సీతక్క ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయాలని చూసి నందుకేగా కెసిఆర్ కు నోటీసులు ఇచ్చింది దమ్ము ఉంటే ఆధారాలు ఉంటే ప్రజాపోటులో తేల్చుకుందాం రండి ఇవన్నీ తెలుసుకుని ఎవరి హయాంలో ములుగు అభివృద్ధి చెందిందో తెలుసుకోవడం మాట్లాడడం మంచిది లేకపోతే నీకు కూడా ప్రజా కోర్టులో శిక్షలు తప్పవు అని అయన హెచ్చరించారు.

# ములుగు వార్త

## ఏటూరునాగారంలో నేడు ప్రజావాణి-గిరివాణి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి -గిరివాణి (గిరిజన దర్బార్)గా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ఈ 20వ తేదీన సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. సాధారణంగా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిని గిరిజన ప్రాంతాల ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ఏటూరునాగారానికి మార్చినట్లు వెల్లడించారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరై ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## వనదేవతల సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త.**



మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మ సన్నిధి ప్రముఖుల రాకతో మేడారం అంతా కోలాహలంగా మారింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మ ను దర్శించుకుని పూజలు చేశారు. ఈ క్రమంలో మేడారం గద్దెల ప్రాంగణం అభివృద్ధి పనుల పరిశీలకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క జస్టిస్ హరినాథను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి మేడారం వనదేవతల జ్ఞాపకం అందజేశారు.

## ఎండ తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగాఉండాలి

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావు.**



**మంగపేట ఏప్రిల్19, ప్రభాత వార్త. ములుగు** జిల్లా లోని మండల, గ్రామ ప్రజలకు చింతా పున్నారావు ముఖ్య సూచనలు చేశారు. మధ్యాహ్నం సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకండి. ఎండల ప్రభావం నుంచి రక్షణ కోసం తగినంత నీరు తరచూ తాగాలి. రైతులు,వ్యవసాయ కూలీలు, పనుల కోసం బయటకు వెళ్లేవారు, రోడ్డు పక్కన చిరు వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. తలపై టవలు, టోపీలు పెట్టుకోవాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ, నిమ్మరసం, వంటి ద్రవాలు తీసుకోవడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. చిన్నపిల్లలు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎండ తీవ్రత తగ్గే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావు కోరారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం మద్దతు

**ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. నిరంజన్**

**ఏప్రిల్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**ఈ నెల 22 నుంచి ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు జరిగే ఆర్టీసీ సమ్మెకు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. నిరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లైన 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 2) 2021, 2025 పీఆర్సీలని వెంటనే ప్రకటించాలని, 3) ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, 4) వెంటనే పర్మెంటు డ్రైవర్, కండక్టర్ ఇతర కేటగిరీల రిక్రూట్మెంట్ చేపట్టాలని , 5) ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని,6) రిటైర్ అయిన కార్మి కులకు ఇవ్వవలసిన డిఏ ఏరియర్స్, గ్రాడ్యుటి ఏరియర్స్, మరియు వారికి రావలసిన ఇతర ఎలివేన్స్ లను వెంటనే ఇవ్వాలని, తదితర డిమాండ్లతో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు జరిగే సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, ఆర్టీసీలో మెజార్టీగా ఉన్న 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పేద ఉద్యోగులు ఆర్టీసీ సమ్మెకు వెళ్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం



స్పందించి సమస్యలను పరిష్కరించి వెంటనే సమ్మెను నివారించాలని అన్నారు. లేనిపక్షంలో సమ్మెలో బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొంటారని ప్రభుత్వానికి తెలియజేశారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యల ప్రధాన సమస్యలైన ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వంలో విలీనం చేయడం 2021 2025 పి ఆర్ సి లను వెంటనే ప్రకటించాలని ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె నివారణకు పూనుకోవాలని ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. నిరంజన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# భద్రకాళి ఆలయంలో ప్రారంభమైన భద్రకాళి భద్రేశ్వర్ల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**ఏప్రిల్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో స్వయం వ్యక్తమై దర్శింపవచ్చిన భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొంగు బంగారమగుచూ పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 1904202 ఆదివారం నుండి 30042026 గురువారం వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు 1904 2026 ఆదివారం అంకురార్పణ జరిగినది. ఉదయం 400 గంటలకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట ఆలయ అర్చకులు అమ్మవారికి ఉత్సవాంగీకార ప్రార్థన జరిపారు. అనుజ్ఞ లభించిన వెంటనే అమ్మవారికి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఆదివారం కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, నాంది, ఇడాహవాచనం, బ్రహ్మకూర్చహెమం, పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, మధుపర్కవిధి జరిపి వాస్తుయాగం, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాస కార్యక్రమాలు నిర్వహించి ఉదయం గణవతి సేవను, సాయంకాలం శ్రీ సుబ్రహ్మణ్య సేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. ఈ బ్రహ్మోత్సవాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎండపొడ లేకుండా నీడనిచ్చే విధంగా శాశ్వత ప్రాతిపదికపై భక్తుల సౌకర్యార్థం తెలంగాణా శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి 10 లక్షల రూపాయల విరాళంతో నిర్మాణం జరిపిన జర్మన్ పెండాల్స్ రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. అటు పిమ్మట దేవాలయ ధర్మకర్తల మండలి కార్యాలయమును కూడా ఎం.ఎల్.ఏ ప్రారంభించారు. తదుపరి ప్రతిసరబంధం, ఉదకశాంతి నిర్వహించి రక్షోఘ్న హెమం అనంతరం బ్రహ్మోత్సవ అంకురార్పణ జరిపి సాయంతన పూజ నిర్వహించడంతో ఆదివారం కార్యక్రమం పూర్తయింది. ఈ రోజు అంకురార్పణ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. తెలంగాణా తొలి సభాసతి శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదననాచారి, తెలుగు విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ త్రిమూర్తుల గౌరిశంకర్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ఆదివారం రోజు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు వందలాదిగా చొల్లేది కృష్ణమాచారి నేతృత్వంలో మేళతాళాలతో పట్టుచీరలు, పూజాద్రవ్యాలు అమ్మవారికి విశ్వబ్రాహ్మణ మహిళా సమాజం పెద్ద ఎత్తున తరలివచ్చి సమర్పించి పూజాదికములు నిర్వహింపజేశారు. గణపతి సేవను వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణసంఘం వారు నిర్వహించారు. ఆదివారం కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం ప్రముఖులలో పెందోట సురేష్కుమార్, డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, బండ్లోజు నర్సింహాచారి, శ్రీరామోజు నాగసోమేశ్వర్, మండలోజు జగన్, బొజ్జా రవీందర్ రావు, కొక్కొండ రాజేంద్రప్రసాద్, సిద్దోజు వీరన్న, గజ్జెల వీరన్న, వీణవంక సదానందం, ఆరోజు సురేందర్, రాంబాబు, గుగ్గిళ్ళ శశిరేఖ, చెంగెల్లి హేమలత, భారతి, బెజ్జంకి పూర్ణాచారి, రాధాకృష్ణ, శ్రీనివాసచారి, సదాశివుడు, అద్దంకి నాగేశ్వర్రావు, హైకోర్టు న్యాయవాదులు పెందోట శ్రీనివాస చారి, మదుపు సత్యనారాయణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చిలుకూరి లక్ష్మిరామాచారి, రాష్ట్ర నాయకులు యశోద, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం సుబ్రహ్మణ్య సేవ ప్రముఖ న్యాయవాది శ్రీ మాతంగి రమేష్, డాక్టర్ కృష్ణవేణి దంపతులు మరియు గోవిందు నాగరాజు-శ్యామల దంపతులు సౌజన్యంతో మాదిగ కులస్తులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, పెండాల్స్, చల్లటి త్రాగునీరు, మజ్జిగ, ఉచిత ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు చేయబడ్డాయి. ఏర్పాట్ల ప్రగతిని ఆలయ కార్యనిర్వహణాధికారి అసిస్టెంట్ కమీషనర్ శ్రీమతి రామల సునీత పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. వేలాదిగా అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులకు ధర్మకర్తలు తగు ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 1100 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమంతో 10 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు ప్రారంభమోతాయని యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.





## సృష్టికి మూలం ఆది జాంబవంతుడు గుండాలలో భవ్య ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**గుండాల ,ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

:గుండాల గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం, కుల ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా శ్రీ స్వయంబు ఆది జాంబవ ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది. కుల పెద్దలు, గ్రామ పెద్దలు ఒకే వేదికపైకి చేరి, జూన్ 07 నుంచి 11 వరకు ఐదు రోజుల పాటు ఆది జాంబవుని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సన్నాహక సమావేశానికి జాతీయ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బోసుపల్లి ప్రతాప్, ప్రముఖ పరిశోధకులు ప్రొఫెసర్ ఎక్కిరాల వెంకట నరసయ్య, విగ్రహ రూప శిల్పి చింత స్వామి ముఖ్య అతిథులుగా హాజరైనారు .వీరితో పాటు విగ్రహ శిల్పులు వెంకట నరసింహ స్వామి, మాదిగ కుల గురువులు నాదదీపం మహేష్, నాదదీపం మల్లేష్ పాల్గొని ఆది జాంబవంతుని గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎక్కిరాల వెంకట నరసయ్య మాట్లాడుతూ, సృష్టికి మూలపురుషుడిగా ఆది జాంబవంతుడు నిలిచాడని, భూమి ఆవిర్భావానికి ముందే జన్మించిన మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేయడం అత్యంత అవసరమ న్నా రు. రాబోయే జూన్ నెలలో జరిగే ఈ ఐదు రోజుల మహోత్సవాలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. గుండాల గ్రామానికి చెందిన మాదిగ కుల పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. ఈ మహోత్సవాలు గుండాల గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టడమే కాకుండా, కుల ఐక్యతకు కొత్త దిశను చూపనున్నాయని గ్రామ పెద్దలు విశ్వాసం వ్యక్తం చేశారు

## పేదల భూములు తీసుకోవద్దు

**అడ్డగూడూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అడ్డగూడూరు మండలం డీ.రాపాక గ్రామానికి చెందిన రైతులు, పేదల భూములను స్వాధీనం చేసుకోవద్దని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్ పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రైతులతో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణంకు ప్రభుత్వం ఎంచుకున్న డీ. రేపాక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పేద, మధ్యతరగతి ప్రజలను ఆసరాగా తీసుకుని వందల ఎకరాల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం అన్యాయం అన్నారు. ఈ భూములపైనే ఆధారపడి ఏండ్లుగా ఎన్నో కుటుంబాలు పంటలు పండించుకుని జీవనం సాగిస్తున్నారని, ఆ భూములను లాక్కోవడంపై అధికారులు పునరాలోచించి సాగుభూములను రైతులకే ఇవ్వాలని సీపీఎం తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కర్నాల యాదగిరి, మర్లేని సోమయ్య, అచ్చయ్య, నర్సింహా, లక్ష్మయ్య, మరిలేని ఆనందం తదితరులు పాల్గొన్నారు

## కాముని గూడెం వాగు నుండి అర్ధరాత్రి విచ్చల విడిగా ఇసుక రవాణా నడిపిస్తున్న వారిపై కేసు నమోదు

**,ఆత్మకూరు ఎం ఏప్రిల్ 19 ప్రభాత వార్త,**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో మధిర కాముని గూడెం వాగు నుండి శనివారం అర్ధరాత్రి విచ్చలవిడిగా రెండు ఇసుక ట్రాక్టర్లు ఇసుక ను నింపుకొని తరలిస్తుండగా సమాచార మేరకు ఆ రెండు టాక్టర్లను పోలీసులు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్సై లక్ష్మీ మ్నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ డిడి కట్టి, లెటర్ పర్మిషన్ తీసుకొని, ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు ఇసుకను నడుపుకోవాలని లేనిచోసమయం దాటిన వెంటనే ట్రాక్టర్లను సీజ్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

**బీబీనగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మగ్దుంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ పోరుబాట లో భాగంగా మగ్దుంపల్లి నుండి రావి పహాడ్ వరకు గుంతల మయంగా మారిన రోడ్డును సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించి అనంతరం మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రావి పహాడ్ నుండి మగ్దుంపల్లి వరకు రోజువారీగా రైతులు,



కూలీలు, ,ఉద్యోగస్తులు విద్యార్థులు అనేకమంది రోడ్డు గుంతలు గా ఉండటం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గుంతల మయంగా రోడ్లు ఉండడం వలన ఆరోగ్య నిమిత్తం కోసం మాదారం, రావిపాడు, రావిపాడు తండా వాసులు ఎయిమ్స్ కు వెళ్ళవలసి వచ్చినప్పుడు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సికింద్రాబాద్ నుంచి మగ్దుంపల్లి మీదుగా మాదారం వరకు బస్సు వేసినప్పుడు రోడ్డు గుంతల మాయంగా ఉండడం చేత బస్సు రాకపోవడం వలన ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి మగ్దుంపల్లి మీదుగా మాదారం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండారు శ్రీరాములు, బండారు భరత్ ,బొడ్డు చంద్రశేఖర్, గోరు కంటి జగపతి, గోరుకంటి శ్రీశైలం ,సిల్వేరు బాలయ్య , బానోతు రాజు తదితరులు పాల్గొన్నారు

# విక్కి జనరిక్ మెడికల్ షాప్"ను ప్రారంభించిన జంగా.రాఘవరెడ్డి

ఏప్రిల్19(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్



భట్టుపల్లి లో దాడి.కుమార స్వామి,అరుణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది విక్కి జనరిక్మెడికల్ షాప్ ని తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్,చైర్మన్,జంగా.రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జంగా.రాఘవ రెడ్డిమాట్లాడుతూ,జనరిక్ మెడికల్ షాపులు సామాన్య ప్రజలకు అత్యంత ప్రయోజనకరమైనవి, ఎందుకంటే ఇవి బ్రాండెడ్ మందులతో సమానమైన నాణ్యత కలిగిన ఔషధాలను చాలా తక్కువ ధరకే అందిస్తారు.జనరిక్ మెడికల్ షాపుల ద్వారా సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గే అవకాశం



ఉంటుందని పేర్కొన్నారు.ఈ కొత్త మెడికల్ షాప్ ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు,వ్యాపార వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.షాప్ యాజమాన్యం అతిథులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యదర్శి మాజీకార్పొరేటర్,తొట్ల.రాజు యాదవ్, 44వ డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్ రాజారపు.స్వామి 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్, సందెల.విజయ్ కుమార్, మాజీ నగర కార్యదర్శిపోలేపాక.వెంకటస్వామి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, కాయిత కవిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,నాగపురి.యుగేందర్,ఎల్లావుల.రాజు యాదవ్, కాయిత.శ్రీనివాస్,గద్దల.సుమన్, సిఐటియు రాష్ట్ర ఐక్యవేదిక,బీసీ కులాల సెక్రటరీ పంకెర్ల.కుమారస్వామి,బట్టమేకల.కుమారస్వామి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సర్పంచ్,పాలక వర్గం చొరవతో చలివేంద్రం ఏర్పాటు

..ప్రజల దాహం తీర్చడం కంటే గొప్ప సేవ లేదు: సర్పంచ్ వనజ కళాధర్.

.కమలాపూర్: ప్రభాతవార్త

గ్రామస్థుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న స్థానిక సర్పంచ్ వనజ కళాధర్, పాలక వర్గం మండిపోతున్న ఎండలను ముందుగానే గుర్తించి గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల అవసరాలను తక్షణమే గుర్తించి స్పందించే వారి చొరవ పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే పాలక వర్గం గ్రామ ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ప్రారంభించి పాలకవర్గం దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ వేసవి ఎండల్లో అల్లాడిపోయే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు చలివేంద్రం ఒక వరప్రసాదమని గ్రామస్థులు కృతజ్ఞతాపూర్వకంగా కొనియాడుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ, "ప్రజల దాహం తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు. ఈ మండే ఎండల్లో ఒక్క గ్లాసు చల్లని నీళ్లు ఇవ్వగలిగితే అదే మన పదవికి సార్థకత. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా మొదటి కర్తవ్యం. కేవలం చలివేంద్రం మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి ఆరోగ్యం, భద్రత




కోసం పాలక వర్గం ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా ప్రజల ప్రాథమిక అవసరాలను గుర్తించి, వాటిని తీర్చేందుకు మా పాలక వర్గం అహర్నిశలు కృషి చేస్తుంది. ప్రజల చిరునవ్వే మాకు అసలైన బహుమానం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ టీచర్స్ అంకతి జనార్ధన్, కుక్కల బుచ్చయ్య, వార్డు మెంబర్లు మమత నాగరాజు, సుజాత నవీన్, పిల్లల రాజు, మధు, శివ, సుమంత్, నాగరాజు, వేణు, నరేష్, గ్రామ ప్రజలు చంద్రశేఖర్, శ్రీనివాస్,రాజు, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్, పాలక వర్గం చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలపై కృతజ్ఞతలు తెలియజేశారు. వేసవి తాపాన్ని తగ్గించే ఈ చిన్న ప్రయత్నం గ్రామంలో మానవత్వపు విలువలను మరోసారి గుర్తు చేసిందని స్థానికులు అభిప్రాయపడ్డారు

# క్రీడా సంఘాల ఆధ్వర్యంలో డిడి అశోక్ కుమార్ కి ఘన వీడ్కోలు

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది హైదరాబాదుకు బదిలీ అవుతున్న సందర్భంగా, హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియం భావోద్వేగాలతో నిండిపోయింది. ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికేందుకు నిర్వహించిన సమావేశం క్రీడా కుటుంబం ఏకతాటిపై నిలిచిన అరుదైన వేడుకగా మారింది. హనుమకొండ తనకు కేవలం విధి స్థలం మాత్రమే కాకుండా ఒక కుటుంబంలా మారిందని అన్నారు భవిష్యత్తులో డిప్యూటీ డైరెక్టర్‌గా మరింత బాధ్యతతో పని చేసి క్రీడలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.నేను ఎక్కడ ఉన్నా.. హనుమకొండ పేరు గర్వంగా వినిపించేలా పనిచేస్తాను" అంటూ భావోద్వేగంగా తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు అశోక్ కుమార్ సేవలను గుర్తుచేసుకుంటూ ప్రసంగించారు. ఆయన ప్రోత్సాహంతో జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారుల కథలు సభలో ప్రస్తావనకు వచ్చాయి. అనంతరం శాలువాలతో సత్కరించి స్మృతిచిహ్నాలు అందజేశారు. క్రీడాకారుల కళ్లలో ఆనందం, విడిపోవాల్సిన బాధ కలిసిన క్షణాలు సభను మరింత భావోద్వేగభరితంగా మార్చాయి.మొత్తానికి, అశోక్ కుమార్ వీడ్కోలు కార్యక్రమం ఒక అధికారికి ఇచ్చిన సన్మానం మాత్రమే కాదు, క్రీడల పట్ల



ఆయన చూపిన అంకితభావానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. ఆయన కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షిస్తూ, గర్వంతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్, ఇండస్ట్రీ జీఎం నవీన్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పవన్ కుమార్, రెస్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కరీం, నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు రమేష్ రెడ్డి, శ్యాం , రాజేందర్, రాజలింగం, యాది రెడ్డి, సృజన్ , వెంకటస్వామి, లిల్లీ ఫ్లోరెన్స్, ఆయుబ్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, నాయకులు సతీష్, లక్ష్మణ్, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్ లు, పీఈటీ,, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైస్ చైర్మన్

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 19

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుఈ రోజు రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్,బంధన పెల్లి,బంధనపల్లి,కొత్తూరు,తిరీ తండా,సూర్య తండా,పెరుక వేడు,కొండాపురం,ఊక ల్,గట్టికల్,జగన్నాథపల్లి, సన్నూరు,వెంకటేశ్వర పల్లి గ్రామాలలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.






# ఇ.వి.సతీష్ కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి

ఏప్రిల్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు సోదరులు, తెలుగు యువత నాయకులు దివంగత ఇ.వి. సతీష్ కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, మేయర్ గుండు సుధారాణి మరియు కార్పొరేటర్లు పాల్గొని సతీష్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అదుపుతప్పి కారు బోల్తా ఒకరు మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

భీమదేవరపల్లి: ఏప్రిల్ 19 (ప్రభాత వార్త)

అదుపుతప్పి కారు బోల్తా పడిన ఘటన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి క్రాస్ రోడ్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుస్నాబాద్ నుండి హనుమకొండకు వెళుతున్న టీఎస్ 02 నీబి 0389 నెంబర్ గల కారు ప్రమాదానికి గురైంది .మృతుడు హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామానికి చెందిన చిరుమల్ల భాస్కర్(43) గా గుర్తించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ముల్కనూర్ ఎస్సై రాజు కేసు నమోదుచేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

ఐనవోలు,ప్రభాతవార్త



మండలంలోని కక్కిరాలపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆదివారం సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం నూతన అధ్యక్షుడిగా తూల్ల అనిల్,గౌరవ అధ్యక్షుడిగా తాటికాయల రమేష్,కంచర్ల శంకర్ రాజు,ముఖ్య సలహా దారుడు కంజర్ల రమేష్,ఉపా ధ్యక్షుడిగా కంజర్ల ప్రదీప్,బర్ల వేణు,ప్రధాన కార్యదర్శి కంజ ర్ల నరేష్, సహాయ ప్రచార కార్యదర్శి బర్ల ప్రభు చరణ్ సంయుక్త కార్యదర్శి కంజర్ల విజయ్,కం జర్ల ప్రవీణ్, ప్రచా ర కార్యదర్శి కంజర్ల అంకి త్,కోశాధికారి బర్ల శరత్,కం జర్ల ఆశిష్,కార్యవర్గ సభ్యులు ఆరూరి మహేష్,ఆరూరి నాగ బాబు, బర్ల భరత్, తూళ్ళ శ్రావణ్, తాటికాయల నాగ రాజు,కంజర్ల మనితేజ,సలహా దారులు ఆరూరి అశోక్, బర్ల నాగేష్, కంజర్ల మహేందర్, బర్ల దిలీప్, ఆరూరి బిక్షపతి, కంజర్ల భాస్కర్, కంజర్ల రమేష్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీని మాజీ స ర్పంచ్ కంజర్ల రమేష్ అభి నందించారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత కంజర్ల మహేష్ కు సన్మానం

**వర్ధన్నపేట/ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోనీ చిట్టిమళ్ల కాంప్లెక్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్రభారతిలో మహనీయుల ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్లు కనకరాజు, ఇటుక రాజు ,కుమార్ అన్న మాదిగల చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న కంజర్ల మహేష్ ని వర్ధన్నపేట మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో వర్ధన్నపేట వైస్ చైర్మన్ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మహనీయుల కమిటీ చైర్మన్ మారపల్లి ఎల్లయ్య, మాస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, మాట్లాడుతూ అనేక సామాజిక సేవలు , అంబేద్కర్ సంఘం దళితుల గురించి దాడులు జరిగిన అట్టి విషయాలపై స్పందిస్తూ అనేక పోరాటం చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు ,ఇటువంటి నాయకుడికి దళిత రత్న అవార్డు రావడం హర్షంచ దగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యుడు ఈరెల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మారుపట్ల అంజయ్య, చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గజవెల్లి ప్రభాకర్, బిఆర్ఎస్ మైనార్టీ లీడర్ ఎం.ఎ రయీమ్, అంబేద్కర్ సంఘ జిల్లా ఇన్చార్జి తాటికాయల వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ రామలింగేశ్వర, లక్ష్మీనరసింహ స్వామి రథ ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ఆహ్వానం అందించిన పూజార్లు, నాయకులు

**వర్ధన్నపేట/ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



ఇల్లంద గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మరో చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధమైంది. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రథం రథశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 21042026, మంగళవారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మహత్కార్యానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకముగా ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,పోశాల వెంకన్న,ఆలయ కమిటీ అధ్యక్షుడు ఊట్ల పెద్దిరెడ్డి, ఐనవోలు కమిటీ డైరెక్టర్ గుంటి కుమారస్వామి,ఇల్లంద 7వ వార్డు సభ్యులు బాషబోయిన ప్రవీణ్,పురోహితులు సాత్విక్, సలెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం

## కుటుంబ వ్యవస్థే భారతీయ వైభవానికి పట్టుకొమ్మ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి

## విభిన్న రకాలుగా హిందూత్వంపై కుట్రలు సీనియర్ న్యాయవాది కరుణా సాగర్

## సనాతన ధర్మ పరిరక్షణే హిందువుల నినాదం కావాలని ఆధ్యాత్మిక వేత్త శ్రీకాంత శర్మ పిలుపు

**వర్ధన్నపేట/ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



సనాతన ధర్మ పరిరక్షణకు హిందువులు కంకణం కట్టుకోవాలని, భారతీయ వైభవానికి పునాదిగా నిలిచిన కుటుంబ వ్యవస్థను కాపాడుకుంటూ వివిధ రూపాల్లో హిందూత్వంపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితిలో హిందూ ధర్మ సమ్మేళనం జరిగింది. విశిష్ట అతిథిగా హిందూ ధర్మ చక్రం వ్యవస్థాపకులు శ్రీకాంత శర్మ, ముఖ్య అతిథిగా జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి, ప్రధాన వక్తగా తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది కరుణా సాగర్ హాజరయ్యారు. జై శ్రీరామ్ నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తిపోయింది. ముందుగా మాట్లాడిన సీనియర్ న్యాయవాది కరుణా సాగర్, భారతీయ వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా వివరించారు. శతాబ్దాల పాటు విదేశీ శక్తులు భారతీయతపై సాగించిన దురాగతాలను ఏకరవు పెట్టిన ఆయన, ప్రస్తుత సమాజ పెడపోకడలను జాగ్రత్తగా గమనించాలని సూచించారు. హిందూ అమ్మాయిలే టార్గెట్ గా సాగుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు ఛేదిస్తూ పరస్పరం అండగా నిలవాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడిన జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి, కుటుంబ వ్యవస్థ గొప్పదనాన్ని సోదాహరణంగా చెప్పుకొచ్చారు. విదేశీ, స్వదేశీ శత్రువుల దాడులను తట్టుకుంటూ ఇప్పటికీ హిందూత్వం నిలిచి ఉందంటే దానికి కుటుంబ వ్యవస్థే కారణమన్న ఆమె, ఈ వ్యవస్థను కాపాడుకోవాలని హితవు పలికారు. పంచ పరివర్తన ద్వారా వ్యక్తిగతంగా, సమాజపరంగా మార్పులు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. హిందువుల ఐనైక్యతే హిందూత్వానికి ఇబ్బందికరంగా మారుతోందని హిందూ ధర్మ చక్రం వ్యవస్థాపకులు శ్రీకాంత శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణతోనే మన దేశం విశ్వగురువుగా ఎదుగుతుందన్నారు. ప్రపంచానికి జ్ఞానాన్ని ప్రసాదించిన దేశాన్ని విదేశీ కుట్రల నుంచి కాపాడుకోవాలనన్నారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట, కొత్తపల్లి, ల్యాబర్తి గ్రామాల నుంచి ప్రముఖులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. వేద పండితులచే శ్రీమహాలక్ష్మీ యాగం ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలుహిందూ ధర్మ సమ్మేళనంలో భాగంగా వేద పండితుడు కలకోట గోపాలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మీ యాగం జరిగింది. వేద మంత్రోచ్చారణలతో సభా ప్రాంగణం మార్మోగిపోయింది. దంపతులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే, చిన్నారులు చెన్న హరిణి గీతాలాపన, తుమ్మల అక్షర, చైత్రల సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరింప చేశాయి.

# వరంగల్ వార్త

# రైతులకు ఉచిత గోవుల పంపిణీ చేసిన విశ్వహిందూ పరిషత్

**వర్ధన్నపేట/ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



వర్ధన్నపేట పట్టణంలోని బృందావన గోశాలలో ఈరోజు ఉచిత గోవుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వరంగల్ ఖిల్లా ప్రఖండ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, గోశాల అధ్యక్షులు మల్లెపాక అనిల్ కుమార్ గారి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగింది. హిందూ ధర్మంలో గోమాతకు ఉన్న ప్రాముఖ్యతను తెలియజేస్తూ, గోసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖిల్లా ప్రఖండ అధ్యక్షులు రామారావుకేష్, సహ కార్యదర్శి గండి నాగరాజు గారు పాల్గొని గోవులను పంపిణీ చేశారు. వీరితో పాటు బస్తీ గోరక్షకులుగా సేవలు అందిస్తున్న కల్వచర్ల వంశీకృష్ణ, ఆకుతోట రాజు, పెందుట పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. సమాజంలో గోవుల ప్రాధాన్యతను, సేవా కార్యక్రమాల ఆవశ్యకతను వారు ఈ సందర్భంగా వివరించారు.

# వర్ధన్నపేటలో కాంగ్రెస్‌కు షాక్

## అరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**వర్ధన్నపేట/ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



నియోజకవర్గ రాజకీయాల్లో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి బీఆర్ఎస్ పార్టీకి వరంగా మారుతోంది. తాజాగా ఇల్లంద గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఇందుకు వేదికైంది. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి భారీగా చేరికలు జరగడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

**ప్రధాన ఆకర్షణగా చేరికల పర్వం**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు మేడి సురేష్, సట్ల రాజు, సట్ల లక్ష్మీనారాయణ, పెద్దగొని రవీందర్, కోటేశ్వర్, సట్ల మహారాజ్, మల్లెపాక భాస్కర్, మైదం భాస్కర్ సహా సుమారు 100 మందికి పైగా కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి అరూరి రమేష్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**అరూరి రమేష్ ఘాటు విమర్శలు**

సమావేశంలో అరూరి రమేష్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరు వింటేనే సీఎం రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని, ఆ భయాన్ని కప్పిపుచ్చుకోవడానికే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలుచేయలేదని మాయ మాటలతో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారు కానీ, రెండేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు అని ఎద్దేవా చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కష్టకాలంలో అందరికీ అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సన్నద్ధ కావాలని ఇల్లంద గ్రామం నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్రను ప్రారంభించాలని అరూరి రమేష్ పిలుపునివ్వడం ద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

# సెలవురోజు బాలయేసు పాఠశాలలో తరగతుల నిర్వహణ

**- పాఠశాల సందర్శించిన ఎంఈఓ**
**సీఆర్‌పీ ఫోన్లు లాక్కున్న నిర్వాహకులు**
**- విధులకు జేసురాజు ఆటంకం కలిగించాడని ఆరోపణ**
**- బాలయేసు కరస్పాండెంట్‌పై ఎంఈవో పోలీసులకు ఫిర్యాదు**

దేవరుప్పుల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలోని బాలయేసు ఆంగ్లమాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మండల విద్యాశాఖ అధికారి గుంటిపల్లి కళావతిపై దాడికి పాల్పడ్డట్టు ఆమె



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంఘటన ఆదివారం నెలకొంది. సంఘటనకు సంబంధించి ఎంఈవో కళావతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సెలవురోజుల్లో పాఠశాలలో



తరగతులు నిర్వహిస్తున్నాడని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు ఆదివారం పాఠశాలను సందర్శించానని తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో తరగతులు నిర్వహిస్తుండగా సిఆర్‌పితో కలిసి అక్కడకు వెళ్లగా తరగతిగదిలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తుండగా సెలవురోజున ఇదేంటని ప్రశ్నించినట్లు తెలిపారు. ఇంతలో కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తరగతి గదికి చేరుకొని మీరుఎవరు ఇది నా ఇల్లు..! సెలవు రోజున ఎందుకు వచ్చారు..? అంటూ తమను నిలదీశారన్నారు. ఏదైనా ఉంటే పనిదినాలలో మీరు పాఠశాలకు రావాలని, సెలవు రోజుల్లో రావద్దు అని తమను హెచ్చరించినట్లు తెలిపారు. దీంతో స్పందించి సెలవు దినాల్లో మీరు తరగతులు నిర్వహిస్తున్నారని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు తాను వచ్చానని తెలిపానన్నారు. ఐతే తానుచెప్పిన మాటలు పట్టించుకోకుండా తన ఫోన్‌తోపాటు సిఆర్‌పి సెల్ ఫోన్‌లను జేసురాజు లాగేసుకున్నారని తెలిపారు.

కాగా, ఈసంఘటనతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుందని, ఎంఈవో అక్కడ నుంచి స్థానిక ఎస్ఐకి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి స్థానిక ఎస్ఐ ఊర సృజన్‌కుమార్ వెళ్లి సర్దిచెప్పి సెల్‌ఫోన్ ఇప్పించారన్నారు. అనంతరం ఎంఈఓ కళావతి పోలీస్‌స్టేషన్ కు వెళ్లి జరిగిన విషయంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆమె ఈసందర్భంగా ఎస్ఐని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ కళావతి విలేకరులతో మాట్లాడుతూ బాలయేసు పాఠశాలలో ఆదివారం సెలవు రోజున విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నాడని స్థానికులు ఇచ్చిన సమాచారం



మేరకు తాను అక్కడికి వెళ్లానన్నారు. పాఠ్యాంశాలు బోధిస్తుండగా చూస్తుండగా జేసురాజు వచ్చి దుర్భాషలాడుతూ సెల్ ఫోన్స్ లాక్కున్నాడని ఆమె వివరించారు.

# రేపు అర్ధరాత్రి నుంచి ఆర్‌టీసీ సమ్మె షురూ..!

**- జనగామలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన జేఏసీ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 21వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జనగామ డిపో జెఏసి ప్రకటించింది. ఈ సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం జనగామ ఆర్టీసీ డిపోమెయిన్ గేట్‌ముందు జెఏసి అధ్యక్షుడు జుర్రు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జుర్రు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉదాసీనతవల్ల కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనంచేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, 2021వేతన సవరణను 30శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయడంతోపాటు 2025వేతన సవరణను కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు.



**ప్రధాన డిమాండ్లు...:**

మహాలక్ష్మి పథకం బకాయిలలో భాగంగా ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రావాల్సిన ప్రతీనెల రూ.400కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని,బెడ్ విన్నర్ పోస్టులను పర్మినెంట్ చేయాలని,కార్మికులకు పూర్తిస్థాయి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

కండక్టర్లు, డ్రైవర్లపై కెఎంపీఎల్, ఇపికె పేరుతో జరుగుతున్న వేధింపులను ఆపాలని,ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, అదేవిధంగా ఖాళీగా ఉన్న అన్ని విభాగాల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగేయూనియన్ల పునరుద్ధరణ పట్ల ట్రేడ్ యూనియన్లపై ఉన్న ఆంక్షలను తొలగించి, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. అంతేకాకుండా, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలుచేసి సంస్థకు అందించాలని, అద్దె బస్సులను జాతీయం చేయాలని వారు కోరారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి సిబ్బందిని బలవంతంగా బదిలీ చేసే ఉత్తర్వులను రద్దు చేయాలని, 2019 సమ్మెకాలం నాటి పోలీస్ కేసులను ఎత్తివేయాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల సమస్యలు, రిటైరైన ఉద్యోగుల బకాయిలను తక్షణమే పరిష్కరించాలని జెఏసి నేతలు స్పష్టం చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ కార్మికులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# మహిళా బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు

**- మాజీ కౌన్సిలర్ అనిత**

జనగామ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :

మహిళా సాధికారతకు, రాజకీయ సమానత్వానికి దిక్సూచిగా నిలవాల్సిన మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం అత్యంత విచారకరమని, ఇది దేశానికే సిగ్గుచేటని జనగామ మాజీ కౌన్సిలర్ అనితా వాంకుడోతు ఆదివారం ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.మహిళల హక్కుల సాధనకోసం దేశంలోని మహిళామణులు, మేధావులు ఇకనైనా తమ మౌనాన్ని వీడాలని పిలుపునిచ్చారు. రాజకీయ ప్రాతినిథ్యం మహిళల హక్కు దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న మహిళలకు చట్టసభల్లో తగిన ప్రాతినిథ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. మహిళా ప్రాతినిథ్యం బలపడితేనే దేశ ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. చారిత్రాత్మక అవకాశాన్ని రాజకీయ కారణాలతో వృథా చేయడం అన్యాయం అని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆమె కేంద్ర ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు పలు సూచనలు చేశారు.

రాజకీయాలకు అతీతంగా మహిళా బిల్లును కేవలం ఓట్ల రాజకీయంగా చూడకుండా, సామాజిక బాధ్యతగా భావించాలన్నారు.

పరస్పర ఆరోపణలు పక్కన పెట్టి పార్లమెంటులో ఈ బిల్లుపై నిర్మాణాత్మక చర్చ జరగాలని ప్రకటన ద్వారా కోరారు.

**-ప్రభుత్వం చొరవ చూపాలి...:**

పాలకపక్షం బాధ్యతాయుతంగా బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని, ప్రతిపక్షాలు సహకారం దృక్పధంతో మద్దతు తెలుపాలన్నారు.



ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని, మహిళల గౌరవం, హక్కుల విషయంలో జాప్యం చేయడం ఇక ఎంతమాత్రం సమంజసంకాదని అనిత స్పష్టం చేశారు. మహిళా బిల్లు సాధనకోసం జరిగే పోరాటంలో మహిళలతో పాటు ప్రజాస్వామిక వాదులందరూ ఏకమై ఉద్యమించాలని ఆమె ఈసందర్భంగా డిమాండ్ చేశారు. తక్షణమేకేంద్రం స్పందించి మహిళా బిల్లును చట్టబద్ధం చేయాలని ఆమె ఈ సందర్భంగా హితవుపలికారు.

## జనగామ వార్త



# విద్యాసంస్థల సమగ్రాభివృద్ధే లక్ష్యం

**- జిల్లాలో నేటినుంచి ప్రత్యేక సంక్షేమ వారోత్సవాలు**
**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



విద్యాసంస్థల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమంతోపాటు వారికి కల్పించే మౌళిక సదుపాయాల బలోపేతం ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 20నుంచి 26వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాల" కార్యక్రమాన్ని అన్ని సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహాలు, నివాస పాఠశాలల సమగ్ర అభివృద్ధే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు 81 మంది అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని, వారు కేటాయించిన సంస్థలలో రోజువారీ కార్యక్రమాలు ఖచ్చితంగా అమలు అయ్యేలా పర్యవేక్షిస్తారన్నారు. విద్యాసంస్థల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, మౌళిక సదుపాయాల బలోపేతం ప్రధాన ధ్యేయమని కలెక్టర్ పేర్కొన్నారు.

# బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ జేసురాజుపై కేసునమోదు

దేవరుప్పుల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :

దేవరుప్పుల ఎంఈవో గుంటిపల్లి కళావతిని మండలకేంద్రానికి చెందిన బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు అసభ్యంగా మాట్లాడి బెదిరించిన ఘటనలో దేవరుప్పుల పోలీసులు ఆదివారం సాయంత్రం కేసునమోదు చేశారు. సంఘటనకు సంబంధించి ఎస్ఐ ఊర సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం సెలవు రోజు కావడంతో పాఠశాలను నడిపిస్తున్నట్టుగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు నిర్ధారించుకోవడానికి ఆమెపాఠశాలకు వెళ్లినట్టు తెలిపారు. రామకృష్ణ అనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలు బోధిస్తుండగా ఆమె పరిశీలించినట్టు వెల్లడించారు. ఈ విషయమై ఎంఈఓ విద్యార్థులతో మాట్లాడుతుండగా కరెస్పాండెంట్ జేసురాజు తరగతి గదికి వచ్చి ఆమెతో మాట్లాడవద్దని విద్యార్థులకు చెప్పి మీరు ఇక్కడ నుండి వెళ్లిపోండని విద్యార్థులను పంపించినట్టు ఎస్ఐ తెలిపారు. నీవు ఎవరు ఇక్కడికి రావటానికి ఇది నా ఇల్లు నా ఇష్టం అంటూ జేసురాజు ఎంఈఓ కళావతిపై దాడికి ప్రయత్నించినట్టు ఎస్సై వివరించారు. సిఆర్‌పి యాకస్వామి అడ్డుకునే ప్రయత్నం చేస్తూ ఫోటోలు తీస్తుండగా నీకు మేడం నాకు మేడంకాదు అంటూ దుర్భాషలాడినట్టు ఎస్సై తెలిపారు. సిఆర్పి చేతిలోని ఫోన్‌లాక్కొని పగులకొట్టే ప్రయత్నం చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఎంఈఓ కళావతి ఎస్ఐకి ఫోన్ చేయమని సిఆర్పిని ఆదేశించి తన ఫోన్ ఇవ్వగా అదికూడా జేసురాజు లాక్కున్నాడని, అది కూడా పగలగొట్టే ప్రయత్నం చేసి నీవు ఒక లేడీవనీ సంగతి చెబుతాను అంటూ అసభ్యంగా మాట్లాడుతూ బెదిరించాడని ఎస్ఐ తెలిపారు. విధులను ఆటంకపరచి ప్రభుత్వ అధికారినైనా నాపై దుర్భాషలాడి బెదిరించిన జేసురాజు పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఎంఈఓ కళావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలం వడుకాపూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 1995 1996 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కరీంనగర్ లోని హోటల్ మై ట్రీ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పూర్వ ఉపాధ్యాయులు,హెడ్మాస్టర్ రాజి రెడ్డి,వెంకట్ రెడ్డి,వీరయ్య హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుమారు 40 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాళ్లు గత 30 సంవత్సరాల అనుభవాలను పంచుకున్నారు.పదవ తరగతి లో విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించిన సలహాలను పాటిస్తూ ఈరోజు మేము సత్ప్రవర్తన కలిగి ఉండడానికి ఈ హోదాలో ఉండడానికి ఉపాధ్యాయుల మార్గదర్శిని పేర్కొన్నారు.

# ఆర్థిక ప్రణాళిక ఎంతో అవసరం

నర్సంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

సమాజంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరికి ఆర్థిక ప్రణాళిక ఎంతో అవసరమని రెడ్డి మహిళా చైతన్య పొదుపు సంఘం అధ్యక్షులు మొట్ల లావణ్య జోగిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని రెడ్డి శుభకార్య వేదిక ఎందు రెడ్డి మహిళా పరపతి సంఘం అధ్యక్షులు మొట్ల లావణ్య ఆధ్వర్యంలో13వ వార్షికోత్సవం ఏర్పాటు చేయగా 298 సభ్యులతో కొనసాగుతున్న సంఘంలో సభ్యుల లావాదేవీలు సలహాలు అతిథుల ముఖ్య సూచనలతో వార్షికోత్సవం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, కంది గోపాల్ రెడ్డి, ఎర్ర యాకుబ్ రెడ్డి, 09వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తన రెడ్డి, కాసర్ల జయప్రదం, నల్ల భారతి, ఎర్ర ఊర్మిళ దేవి, అంగ్రా వనజ రెడ్డి లు మాట్లాడుతూ రెడ్డి మహిళా పొదుపు మార్గంలో ఎంతో ఎత్తయిన చైతన్యంతో ముందుకు సాగుతూ పురుషుల సంఘాలకు ఆదర్శం కావడం గొప్పగా అభినందిస్తూ పొదుపు అభివృద్ధి మార్గంలో రాజకీయపరంగా సంఘాల పరంగా మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. అధ్యక్షులు మొట్ల లావణ్య మాట్లాడుతూ 31 మార్చి 2026 వరకు సంఘంలో పొదుపులు నిలువ అభివృద్ధి కార్యక్రమాలు తెలుపుతూ సభ్యులు పొదుపులో అప్పులు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడుతున్న సభ్యులందరినీ అభినందిస్తూ సంఘ అభివృద్ధిలో పట్టుకొమ్మలు సభ్యులే నిదర్శనం అంటూ కార్యాలయ భవన నిర్మాణానికి సహకరిస్తున్నా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి అభినందనలు తెలుపుతూ సభ్యులను సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మూతి అరుణాదేవి, కోశాధికారి దాసరి జ్యోతి, పాలకవర్గం సభ్యులు బుర్ర నర్మదా,మోతే నీరజ, పొగళ్ల వాణి, గంట మంజుల, గంట గీత, చల్లా శోభరాణి, పెద్ద హైమావతి, అడ్డూరి సరోజన, గుర్రం శ్రీలత, గోపు అరుణ, గణకురాలుబీరం జ్యోతి, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## ఉద్యమకారుడి మృతిపట్ల పెద్ది సంతాపం

నర్సంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు పుట్టపాక కుమార స్వామి మృతి పట్ల నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితీవ్ర సంతాపన్ని వ్యక్తం చేశారు. నర్సంపేట మున్సిపాలిటీ సర్వాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు మాజీ గ్రంథాల సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి ఆదివారం గుండెపోటుతో అకాల మరణం చెందడం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటుగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పనిచేశారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమించారు. వారి సేవలు ఎప్పటికీ మరువలేనివిగా తెలిపారు.వారి మరణం పట్ల వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భవిష్యత్తులో వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కోటార్ కమీషనర్

నర్సంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం కొటారు కమిషన్ సూచించిందని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ రియాజ్ అన్నారు. నర్సంపేట మండలంలోని గురుజాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మహ్మద్ రాయబోసు పదవీ విరమణ ఆదివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహ్మద్ రియాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. గతంలోనే ప్రతి గ్రామానికి పాఠశాలను నెలకొల్పి పాఠశాలలోనే చదువుకునే విధంగా ఆనాటి ప్రభుత్వాలు చేపట్టడం జరిగిందన్నారు. సర్కార్ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నేటి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ పలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి తరగతి ఒక్క 15 ఉపాధ్యాయుడిని నియమించినట్లయితే పాఠశాలలు విద్యార్థులతో కలకలలాడుతాయన్నారు. విద్యార్థులు ఉన్న కాడ వసతులు లేవని వసతులు ఉన్న కాడ విద్యార్థులు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తపరిచారు. పదవి విరమణ పొందుతున్న రాయబోసు ప్రజల్లో కలిసిపోయి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. అన్ని రంగాలలో ప్రకృత కలిగిన వ్యక్తిగా సమాజంలో గుర్తింపు పొందాడని కొనియాడారు. పదవీ రమణకు పెద్ద సంఖ్యలో విద్యాభిమానులు స్నేహితులు బంధువులు వచ్చి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్, నర్సంపేట ఎంపీ ఓ కొర్ర సారయ్య,రాష్ట్ర నాయకులు సోమశేఖర్ జిల్లా అధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి సృజన్ కుమార్, జిల్లా కార్యదర్శి రావూఫ్,టీ ఎస్ ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఈదునూరు రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, డాక్టర్ చేయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, మండల సంఘాల నాయకులు మల్లయ్య సాంబయ్య సర్దార్, రమేష్, రామ్మోహన్ సత్యనారాయణ రాజయ్య, పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బీఎన్‌తండా వారియర్స్ ఆర్థిక సహాయం

నర్సంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



మండలంలోని బోజ్యానాయక్‌తండా గ్రామంలో వడదెబ్బతో భూక్య జంకు(65) మృతిచెందగా వారి కుటుంబానికి బీఎన్‌తండా వారియర్స్ అసోసియేషన్ నుంచి 10వేల రూ. ఆర్థిక సహాయం అందించి అంతిమ యాత్రలో పాల్గొని మృతిని కుటుంబాన్ని పరామర్శించి తాము అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ నాదం, ఎల్‌ఐసి డీవో శంకర్, సీఏ నారాయణ, టీచర్ భూక్య వీరన్న, భూక్య రవీందర్, యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ అజీనమర సూరయ్య, రాజు, రాకేష్, నరేష్, వీరన్న, తిరుపతి, సంజీవ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా 12వేల పైచిలుకు గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ సిబ్బంది సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీ సిబ్బంది అతి తక్కువ వేతనంతో పనిచేస్తుండగా ప్రభుత్వం వారి శ్రమకు తగిన విధంగా కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం గౌరవ వేతనం పేరుతో వారికి ఈఎస్ఐ,పిఎఫ్, ఇవ్వకుండా చట్టపరమైన రక్షణలు కల్పించకపోవడం దారుణం అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని కార్మికులుగా గుర్తించడానికి కార్మిక చట్టాలను వర్తింప చేయడానికి కావలసిన ఉద్యమ కార్యాచరణను రూపొందించడానికి ఏఐటీయూసీ కృషి చేస్తుందన్నారు.సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు వినతి పత్రం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఏఐటీసీలో చేరిన 70 మంది గ్రామపంచాయతీ కార్మికులకు కప్పి ఆహ్వానించారు గ్రామపంచాయతీ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమార్ స్వామి అన్నారు. ఈ సమావేశంలో చీకటి ప్రకాష్, బట్టు సాంబయ్య, పరికి కోర్నెల్, పరికిరత్నంలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిలో 99 శాతం ఎస్సీ లో పనిచేస్తున్నారని గుర్తు చేశారు, సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా జన్న సుదర్శన్, మామిడిపల్లి సంపత్, , శనిగరం చిరంజీవి, అంబిరాజు, పాశం యశోద, ముత్యాల రమ, కనకం రాజు, జాటోత్ మోహన్ సింగ్, దండం రాజకుమార్, కొత్తపల్లి సదానందం, డి వరణ్, సింగ్. గజ్జి సప్న. మామిడిపల్లి రవి, సభ్యులుగా మాట్ల సునీత, కారం శ్రీకాంత్, భూసార అప్పయ్య, కనకం కోర్నెల్.చింతక కారణాలతో పాటు మండల కమిటీని ఎంపిక చేయడం జరిగిందన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

నల్లబెల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నత్తి శ్యామ్, హైకోర్టు న్యాయవాది నత్తి రమేష్ తండ్రి రాజయ్య గత సంవత్సరం మృతి చెందగా సంవత్సరికం కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణితో పాటు మాజీ నల్లబెల్లి జడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సప్న సుదర్శన్ రెడ్డి హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గండు శ్రీధర్, ఉప సర్పంచ్ మేడిపల్లి శంకరయ్య, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రాములు, ఇస్లావత్ రమేష్, ఆర్ఎస్ఎస్ మాజీ కోఆర్డినేటర్ జంగిలి వెంకటరాజ్యం, మాజీ ఎంపీటీసీ బొమ్మకంటి రేణుక రమేష్,మాజీ ఉపసర్పంచ్లు మేడిపల్లి వెంకటరాజం, బ్రహ్మచారి, హేంగె లింగమూర్తి, జంగిలి రాజు, జంగిలి శంకరయ్య, వార్డు సభ్యులు అద్దరాజు, తేజావత్ రాజు, గంగారపు వినయ్, మూడు రాములు తదితరులున్నారు.

# రామ మందిర ధ్వజస్తంభానికి రూ, 2,01,117 విరాళం అందజేత

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో భారీ ఎత్తున నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిర నిర్మాణం కోసం పలువురు భక్తులు పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు, ఈ మేరకు మల్యాల కు చెందిన భూక్య స్వర్ణలత రాజేందర్ (సింగపూర్), మంగీలాల్ ఆలయ ధ్వజస్తంభానికి భారీ మొత్తంలో రూ,2,01,116 ల విరాళాన్ని రామ మందిరం నిధుల సేకరణకమిటీ



సమక్షంలో అందజేశారు, ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఎల్లాల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, మల్యాల లో సుమారు 2 నుండి 3 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిరం నిర్మాణా నికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, పలువురు స్వచ్ఛందంగా విరాళాలు అందజేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో రామ మందిరం నిర్మాణ కమిటీ కార్యనిర్వహక సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు,

## ప్రశాంతంగా నూక పల్లి ఆదర్శ పాఠశాల లో ప్రవేశ పరీక్షలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం నూక పల్లి ఆదర్శ పాఠశాలలో6, 7,8,9,10 తరగతులలో విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య తెలిపారు, పాఠశాల లో ఉదయం పూట జరిగిన 6 వ తరగతి ప్రవేశ పరీక్ష కు114 మంది విద్యార్థులకు గాను 97 మంది హాజరుకాగా 17 మంది గైర్హాజర్ అయినట్లు ప్రిన్సిపాల్ ఆదిత్య తెలిపారు, మధ్యాహ్నం నిర్వహించిన 7,8,9,10 తరగతుల ఎంట్రన్స్ కి మొత్తం 52 మందికి విద్యార్థులకు గాను 47 మంది విద్యార్థులు హాజరైనట్లు, ఐదుగురు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు, కాగా, సాయంత్రం జిల్లా విద్యాధికారి రాము పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు,

## ఆదర్శంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చొప్పదండి,ప్రభాతవార్త:



50 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుర్రం భూమారెడ్డి, కటకం భూమయ్య, రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో 1997 బ్యాచ్ చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళపల్లి గ్రామంలో ఏనుగు స్వామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు చేయడం అభినందియమని కొనియాడారు.ఇప్పటి కాలంలో ఉపాధ్యాయులను గుర్తించడం విద్యార్థులు మరిచిపోయారని 50 సంవత్సరాలు క్రితం చదువుకున్న విద్యార్థులు ఉపాధ్యాయులను గుర్తించడం అభినందనమని పేర్కొన్నారు. ఇప్పుడున్న కాలంలో విద్యార్థులు మంచి భవిష్యత్తును ఎంచుకొని బావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, మాజి సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఏనుగు స్వామి రెడ్డి,గాండ్ల లక్ష్మణ్,పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరం

రామడుగు, ప్రభాతవార్త :

రామడుగు మండలంలోని గోలి రామయ్య పల్లె గ్రామంలో కరీంనగర్ వెంకటాద్రి హాస్పిటల్, డాక్టర్ తోంగూరి కార్తీక్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నునుగొండ అంజలి ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో ఉచితంగా షుగర్ ,యూరిక్ ఆసిడ్, బి ఎం డి, పి ఎఫ్ టి తదితర టెస్టులను ఉచిత పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ వైద్య శిబిరానికి దాదాపు 200 మంది హాజరయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వి ,అరుణ్, డాక్టర్ అర్చన, డాక్టర్ మేఘన, డాక్టర్ వరలక్షి ్మ, డాక్టర్ తన్వీర్, డాక్టర్ ఆశిష్ తో పాటు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఓబీ పనులను అడ్డుకున్న రాజపూర్ గ్రామస్తులు

రామగిరి ప్రభాతవార్త



రామగుండం ఆర్ జి 3 పరిధిలోని ఓసిపి 2 ప్రాజెక్టులో జరుగుతున్న ఓబీ పనులను ఆదివారం రాజపూర్ గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రాజెక్టు లో భాగంగా సి5 కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్వారీ పనుల సమయంలో జరుగుతున్న బ్లాస్టింగ్ కారణంగా భారీగా దుమ్ము ధూళి వ్యాపిస్తుందని గ్రామస్తులు అగ్రం వ్యక్తం చేశారు. ఈ దుమ్ము కారణంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని రోజువారి జీవనం దెబ్బతింటుందని వారు ఆరోపించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అలాగే పంటలపై దుమ్ము దూళి పడి తీవ్రంగా నష్టపోతున్నామని గ్రామస్తులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోకుండా నిరక్ష ్యంగా పనులు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తూ శాశ్వత పరిష్కారం చూపేవరకు పనులు నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా బ్లాస్టింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం నీటిని స్ప్రే చేయడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపి వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసు కుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు తమ ఆందోళన విరమించారు.

## నిర్మాణ కార్మికులకు తలపాగాలు (టవల్స్) పంపిణీ

రామగిరి ప్రభాతవార్త



అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా సెంటనరీ కాలనీలో ఎండలో పనిచేస్తున్న కార్మికులకు తలపాగాలు (టవల్స్) భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి తమ సొంత ఖర్చులతో 30 మంది కి ఆదివారం పంపిణీ చేశారు.ఎండలో పనిచేస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, పనివేళలో మార్పులు చేసుకోవాలని సూచించారు. నెత్తికి తలపాగా,టోపీ, ధరించాలని, చల్లని నీరు లేదా మజ్జిగ, ఓఆర్ఎస్ త్రాగాలని ఎండ వేడికి వడదెబ్బ తగలకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. బైరి శంకర్, ఎస్.కె షరీఫ్, వెంగళ రాములు, కాల్వ కొమురయ్య పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ టీచర్స్ యూనియన్ కోరుట్ల శాఖ అధ్యక్షునిగా రాజేంద్ర ప్రసాద్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ టీచర్స్ అసోసియేషన్ కోరుట్ల శాఖ అధ్యక్షునిగా గడ్డం రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగాఎన్నికయ్యాడని తెలంగాణ రాష్ట్ర ట్రీటా అధ్యక్షులు పీఎస్ వినోద్ కుమార్ తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా రుద్ర మాణిక్యం, ముఖ్య సలహాదారుడుగా మేడి కిషన్, ఉపాధ్యక్షులుగా చక్కరి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీగా రాజేశ్వరరావులు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రీట అధ్యక్షులు పీఎస్ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పూరి వెంకటయ్య, రిటైర్డ్ టీచర్స్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన కీర్తి రెడ్డి

టేకుమట్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి. టేకుమట్ల మండలంలో ని పెద్దపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కన్నూరి సృజన రాణి కుటుంబాన్ని ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి పరామర్శించి. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య, మాజీ బీజేవైఎం మండల అధ్యక్షుడు పంజాల కుమార్, బూత్ అధ్యక్షులు పల్లెల రమేష్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దరువు జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

చిట్యాల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



మండలంలోని కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో దరువు జాతర పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరణ చేశారు. ఎల్లన్న ,అంజన్న ఇద్దరు కలిసి దరువు వేదికను స్థాపించి 25 ఏళ్లు గడిచిన సందర్భంగా దరువు వేదిక ఎన్నో ఉద్యమ కార్యక్రమాలు చేపట్టి సమాజంలో అన్యాయాలను అక్రమాలను పాటల రూపంలో వెలికి తీసి, ఎందరో వీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రజలను ఉద్యమాల వైపు నడిపిస్తూ చైతన్యం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయనీ సిపిఐ ఎమ్మెల్యే రాష్ట్ర కమిటీ సభ్యుడు మారేపల్లి మల్లేష్ అన్నారు. అదేవిధంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో దరువు ఎల్లన్న రాసిన పాట వీరులారా వందనం విద్యార్థి అనే పాట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి చేసిందనీ చెప్పారు. సామాజిక అంశాల పైన పాటలు రాసి ప్రజల్లోకి తీసుకురావడం జరిగిందనీ, అందుకే ఈనెల 20 న హైదరాబాదులోని రవీంద్ర భారతి కళాక్షేత్రంలో జరగబోయే దరువు జాతర తెలంగాణ సాంస్కృతిక సంబరాలు జరగబోతున్నాయనీ పేర్కొన్నారు. కావున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చిట్యాల మండల కళాకారులను కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి మల్లేష్, విసికె యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్,వర్ధమాన గేయ రచయిత దాసారపు నరేష్, గాయకులు పుల్ల ప్రతాప్,నటులు జన్నే యుగేందర్ చిట్యాల మండల కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు గూడెపు రజినీకాంత్ , దూడపాక దివాకర్, శ్రీనివాస్ గాయకులు హర్షవర్ధన్, చిట్యాల మండల అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు దూడపాక సరోత్తము, డప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపూడి రోడ్డు దుస్థితి.. ప్రమాదాలకు ఆహ్వానం

**మరిపెడ,ఏప్రిల్19,ప్రభాతవార్త:**

మండలంలోని గుండెపూడి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం దయనీయ స్థితిలో ఉండి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ఈ రహదారి కేవలం గుండెపూడి గ్రామానికే కాకుండా ఖమ్మంవైపు వెళ్లే కాకరవాయి, రఘునాథపాలెం, సుబ్లేడు, బుర్హాన్‌పురం జాతీయ రహదారి వంటి కీలక ప్రాంతాలకు అనుసందానంగా ఉండడంతో ప్రతిరోజు వందలాది వాహనాలు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నాయి. గత కొంతకాలంగా ఈ రహదారి పూర్తిగా దెబ్బతిని కిలోమీటర్ల మేర పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు గుంతలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అంబులెన్స్ వంటి అత్యవసర సేవలు కూడా ఈ రహదారిపై సకాలంలో చేరుకోలేని పరిస్థితి



నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు, రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ దుస్థితి మరింత విషమంగా మారుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంతలో నీరు నిల్వ ఉండడంతో రహదారి పూర్తిగా గుర్తుపట్టలేని స్థితికి చేరుకుంటుందని దీంతో ప్రమాదాల ముప్పు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యపై గుండెపూడి గ్రామ ప్రజలు పలుమార్లు సంబందిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం వలన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుండెపూడి రహదారిని పూర్తిగా పునర్నిర్మించి నూతనంగా బీటి రోడ్డు వేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. రహదారి మెరుగుపడితే చుట్టుప్రక్కల గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపి ప్రజలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునే వీలుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి సమస్యను పరిష్కరించని యెడల పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సిందే.

## 108 అంబులెన్స్‌లో మహిళ సుఖప్రసవం.. తల్లిబిడ్డా క్షేమం

**బయ్యారం,ఏప్రిల్19,ప్రభాతవార్త:**



బయ్యారం మండల 108అంబులెన్స్ సిబ్బంది సమయ స్ఫూర్తిని ప్రదర్శించారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ లోనే ప్రసవం చేసి తల్లిబిడ్డ ప్రాణాలను కాపాడారు. మండలంలోని సుద్దరేవు గ్రామానికి చెందిన పూనం యమున(27) శనివారం పురిటి నొప్పులు రావడంతో ఆమె భర్త వెంకన్న వెంటనే 108అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే ఫైలట్ ఉపేందర్, ఈఎంటి శ్రీను హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. ఆసుపత్రికి తరలించే క్రమంలో యమునకు నొప్పులు తీవ్రమవడంతో సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్‌కు మార్గమధ్యలో రోడ్డు ప్రక్కన నిలిపి ఇర్‌సిపి డాక్టర్ వినయ్ సూచనలతో డెలివరి కిట్ సహాయంతో డెలివరి చేశారు. యమున మగ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం డాక్టర్ వినయ్ ఫోన్ ద్వారా అందించిన సలహాల మేరకు ఈఎంటి శ్రీను తల్లికి గ్లూకోజ్ శిశువుకు అవసరమైన ఆక్సిజన్ సదుపాయం కల్పిస్తూ తల్లిబిడ్డలను సురక్షితంగా మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ప్రాణాలను కాపాడిన 108సిబ్బంది ఈఎంటి శ్రీను, ఫైలట్ ఉపేందర్‌ను ఆసుపత్రి వైద్యసిబ్బందిని బాధితురాలి బంధువులు, గ్రామస్థులు అభినందించారు.

## రాముడి పట్టాభిషేక చిత్రపటాల పంపిణీ

**గార్ల,ఏప్రిల్19,ప్రభాతవార్త:**

గార్ల మండలకేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో శ్రీ సీతారామ ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీరామదండు 108కమిటీ ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్ చేతుల మీదుగా ఇంటింటికి వెళ్లి రాముడి పట్టాభిషేక చిత్రపటాలను పంపిణి చేయడం జరిగిందని రామదండు 108కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూర్ణచందర్, మల్లేశ్, కమల్‌కుమార్, అగ్రవాల్, రాకేష్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సుంకరి హిమబిందుకు ఆత్మీయ అభినందన

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్19,ప్రభాతవార్త:**



మండలంలోని నడివాడ గ్రామానికి చెందిన సుంకరి హిమబిందు మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బైపిసి విభాగంలో 985/1000 రాష్ట్రస్థాయి ఉత్తమ ఫలితం సాదించినందున పలువురు ఆమెను అభినందించారు. ఆదివారం గుడ్‌ఫ్రెండ్స్ సభ్యులు ఆర్థిక వితరణ చేయగా రూరల్ సిఐ దీపికారెడ్డి హాజరై అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ లక్ష్య సాధన కోసం సంకల్పబలంతో ముందుకు వెళ్లాలని అన్నారు. నేడు ప్రభుత్వ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు భవిష్యత్‌లో సమాజ నిర్మాణానికి పూనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం, అద్యాపకులు శ్రీనివాస్, గుడ్‌ఫ్రెండ్స్ సభునయులు దేవేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కిషన్, దేవ్‌సింగ్, వెంకన్న, నాగేశ్వరరావు, కిషన్, శంకర్, ప్రభాకర్, నడివాడ సర్పంచ్, మా అసోసియేషన్ సభునయులు రఘు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మహిళలపై గౌరవం లేదు

**బయ్యారం,ఏప్రిల్19,ప్రభాతవార్త:**



మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి ఇండియా కూటమి మహిళలకు ద్రోహం చేసిందని బాజాపా బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్‌రావు ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించినందుకు మహిళలంతా ఒక్కటై కాంగ్రెస్ కూటమిని మట్టికరిపించే రోజులు వచ్చే ఎన్నికల్లో చూస్తారని అన్నారు. సాధారణ కుటుంబాల్లో జన్మించిన ఆడబిడ్డలు అత్యున్నత చట్టసభలకు అధిక సంఖ్యలో రావాలని కేంద్రప్రభుత్వం కోరుకున్నట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు గొప్ప ప్రయత్నం సాకారం కాకుండా కాంగ్రెస్ కూటమి అడ్డుగా నిలిచిందన్నారు. ప్రతిపక్షాలే అందుకు కారణమని మండిపడ్డారు. బిల్లు ఆమోదం పొంది ఉంటే సామాన్య కుటుంబాలకు చెందిన ఎంతోమంది మహిళలు ఎంపీలుగా, ఎమ్మెల్యేలు అయ్యేవారని తుమ్మల శ్రీనివాస్ రావు అన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## శ్రీరామున్ని తిడితే దేవాదాయశాఖ స్పందించకపోవడం సిగ్గుచేటు

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్19,ప్రభాతవార్త:**



శ్రీరామచంద్రస్వామిని తిడితే దేవాదాయశాఖ స్పందించకపోవడం సిగ్గుచేటని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందు దేవాలయాలపై పెత్తనం చెలాయిస్తూ వేలకోట్ల రూపాయలు ప్రభుత్వ పథకాలకు మళ్లిస్తున్న విషయం నిజం కాదాని అని ప్రశ్నించారు. రాజకీయ నిరుద్యోగులకు ఆలయ చైర్మన్ వంటి పదవులు, పండుగలకు, పబ్బాలకు ఆలయ ధనంతో పెద్ద పెద్ద ఫ్లెక్సిలు పెట్టుకొని ప్రచారం, ఊరేగింపులతో పాటు హంగుఅర్భాటం చేస్తున్న వారు హిందు ధర్మంపై జరుగుతున్న దాడిని ఖండించాలన్నారు. రాష్ట్రంలో దేవాదాయ శాఖ ఎందుకు మిన్నకుంటుందో అర్థం కావడం లేదన్నారు. హిందుమతం దేశానికి ఆత్మలాంటిదని, సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం నుండి నేటి కలియుగం వరకు హిందూమతం విశ్వాశాంతికి దోహదపడుతూనే ఉందన్నారు. అలాంటి గొప్ప ఆద్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ సంపద ప్రతి భారతీయునికి గర్వకారణమన్నారు. తమపై జరుగుతున్న దాడిని శాంతియుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. సనాతన భారతీయ సమాజం చైతన్యంతో, ఐకమత్యంతో ముందుకెళ్లాలని కోరారు.

## కొత్తపేటలో మొక్కజోన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం,ఏప్రిల్19,ప్రభాతవార్త:**



రైతులకు మద్ధతుధర కల్పించే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఆదివారం బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రాంబాబుతో కలసి హాకా ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతులకు పంట చేతికి రాకముందే సమీప ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఆధునిక యంత్రాలను రైతులకు సబ్సిడిపై అందిస్తూ వ్యవసాయాన్ని సులభతరం చేస్తున్నామని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, వ్యవసాయ అధికారి రాజు, ఏఈవో నాగరాజు, వార్డు సభ్యులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల 20 నుండి 27వరకు టాస్ పరీక్షలు

**మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్19,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 20 నుండి 27వరకు టాస్ పరీక్షలు రెండు సెషన్స్‌లలో ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు మధ్యాహ్నం 2.30గంటల నుండి 5.30గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో ఐదు సెంటర్లు, తొర్రూరులో మూడు సెంటర్లలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, 84మంది విద్యార్థులు పదో తరగతిగాను 537 మంది విద్యార్థులు మొత్తం 1380మంది పరీక్షలు రాస్తారని అన్ని ఏర్పాట్లు చేశామని, పరీక్ష పరిసరాల్లో 144సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ప్రతి సెంటర్‌కు సిట్టింగ్ స్కాడ్ ఏర్పాటు చేశామని, డిఓ, ఏసిజి శ్రీరాములు పరీక్షా సెంటర్లను పర్యవేక్షిస్తారని తెలిపారు.

## రైతు శ్రేయస్సే మా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

*నెల్లికుదురు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

రైతుల శ్రేయస్సు మా ప్రభుత్వ లక్ష ్యమని రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ విధానమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు ఆదివారం మండలంలోని ఆలేరు, శ్రీరామగిరి, రామన్నగూడెం, ఎర్రబెల్లి గూడెం, మేచరాజుపల్లి గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల



ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని అందులో భాగంగా అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు రుణమాఫీ చేశామన్నారు పేదల కొరకు రేషన్ కార్డులు సన్న బియ్యం అందించడం ఘనత తమదేనున్నారు జిల్లాలో ఎక్కడలేని విధంగా రైతుల సౌకర్యం కోసం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడి మార్క్ ఫెడ్ ద్వారా మొట్టమొదటిగా నెల్లికుదురు మండలంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రైతులందరూ తమ ధాన్యాన్ని తేమ శాతం 14 లోపు ఉండే విధంగా తూర్పార పట్టుకొని మార్కెట్ కు తెచ్చి ప్రభుత్వ గిట్టుబాటు ధర పొందాలన్నారు సన్న రకం కు బోనస్ ఇవ్వడంతో పాటు దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు నాయిని పద్మ సత్యపాల్ రెడ్డ, మాదరి ప్రశాంత్ , గుండెబోయిన ఉష అశోక్, తూర్పాటి శంకర్, పులి వెంకన్న, ఉప సర్పంచులు జీలకర్ర సాంబమూర్తి, రామగిరి సుమన్,పి ఏ సి ఎస్ ప్రత్యేక అధికారులు రమేష్ మనోహర్ సీఈవోలు కత్తుల వెంకన్న, బంధారపు యాదగిరి,పులి సుభాష్ నాయకులు గొల్లపల్లి ప్రభాకర్, సత్యపాల్ రెడ్డి, పట్నం శెట్టి నాగరాజు, ఆకుతోట సతీష్, పెరుమాండ్ల రాజు, వెంకటేష్ మద్ది రాజేష్, సతీష్, బండారు మల్లయ్య ఆయా గ్రామాల వార్డు సభ్యులు ముఖ్య నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## యువత వ్యాపార రంగంలో పట్టు సాధించాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

*నెల్లికుదురు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

యువత ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని వ్యాపార రంగం వైపు అడుగులు వేసి అందులో పట్టు సాధించడమే కాక పురోగతి చెందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు ఆదివారం మండలంలోని నైనాల గ్రామానికి చెందిన యువకులు ఇద్దరు అన్నదమ్ములు తోట రమేష్,సురేష్ లు కేంద్ర ప్రభుత్వం పీఎం ఈజిపి పథకంలో భాగంగా ఎస్వీఆర్ ఇండస్ట్రీ ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతు కేంద్రానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు యువత ఆర్థికంగా బలపడాలంటే వ్యాపార రంగమే సరైన మార్గం అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ ముదిరాజు యువత వృత్తి వ్యాపార రంగాల్లో మెలకువలు నేర్చుకొని ఇతరుల కంటే భిన్నంగా ఆలోచించి ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాలను మంచిగా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వేరువేరుగా పాల్గొన్న వారిలో నైనాల గ్రామ సర్పంచ్ యాసం సంధ్యా రమేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు గుగులోతు మదన్ లాల్, మండల అధ్యక్షుడు చందు రాజు నాయకులు నల్లని పాపారావు, బిక్షపతి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

*నెల్లికుదురు ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

రైతుల ధాన్యం కొనుగోలు చేయాలంటూ మండలంలోని మునిగలవేడు గ్రామ రైతులు మహబూబాబాద్ తోరూర్ ప్రధాన రహదారిపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు రోడ్డుపై బైఠాయించి రాకపోకలను నిలిపివేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపెల్లి



సైదులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని రైతులు కల్లాల్లో పోసి రోజులు గడుస్తున్న ఇంతవరకు అధికారులు కాంటాలు నిర్వహించడం లేదని గ్రామంలో రాజకీయాలను రైతులకు పులిమి వారి నోట్లో మట్టి కొట్టొద్దని అన్నారు అధికారులు వెంటనే స్పందించి రైతుల ధాన్యం కొనుగోలు చేయకుంటే ఈ వేసవికాలంలో కల్లాల దగ్గర రైతులు వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా దృష్టి సారించి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు రైతులు ధర్నా చేస్తున్న విషయం స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు న్యాయం జరిగేలా అధికారులతో చర్చించి కాంటాలు నిర్వహించేలా చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు

## ఆర్ట్స్ కళాశాలలో క్రికెట్ క్రీడా పోటీలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఒకరోజు క్రికెట్



క్రీడా పోటీలను ఆదివారం నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక చురుకుదనం పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఈ పోటీలలో ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్, సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, క్రీడా విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఏ.టి.బి.టి. ప్రసాద్, అధ్యాపకులు జితేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతంగా అలుమ్నీ మీట్ కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

కే.యు. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో ఆదివారం అలుమ్నీ మీట్‌ను ఉత్సాహభరితంగా విజయవంతంగా నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు (అలుమ్నీ) ఈ కార్యక్రమంలోపాల్గొని తమ విలువైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.వారు అవకాశాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో సూచనలు అందించడంతో పాటు, భవిష్యత్‌లో విజయాన్ని సాధించడానికి కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. బీటెక్ పూర్తయ్యాక కూడా కళాశాలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని, జూనియర్లకు సహాయం చేసి వారిని ప్రోత్సహించాలని సూచించారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా నిలిచి వారి భవిష్యత్‌ను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలపై స్పష్టతతో ముందుకు సాగుతూ, కష్టపడే నైజాన్ని అలవరచుకుంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయాన్ని సాధించగలరని తెలిపారు. అలుమ్నీ అనుభవాలను ఆదర్శంగా తీసుకుని, నిరంతరం నేర్చుకుంటూ స్వీయ అభివృద్ధి దిశగా కృషి చేయాలి" అని ప్రేరణాత్మకంగా సూచించారు.ఈ అలుమ్నీలు ప్రస్తుతం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్లు, ఏపీ ట్రాన్స్‌కో, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో మేనేజర్లు, టీజీహెచ్‌సీసీలో ఏఈలు, సీఏడీ రంగంలో నిపుణులుగా వివిధ ప్రతిష్టాత్మక స్థానాల్లో పనిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం, ప్రిన్సిపల్ ప్రొ.ఎన్.రమణ అధ్యాపకులు డా.ఎం.డి. ఆసిమ్ ఇక్బాల్, డా.వి. మహేందర్, డా.కె. సుమలత, డా.రాధిక, డా.ఎన్.సత్య ప్రసాద్ హాజరై అలుమ్నీలను వారి విజయాలు సేవలకు గాను సన్మానించారు.



# తొర్రూరు వార్త

## ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేపట్టాలి

### ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ కుమార్ డిమాండ్

*నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను వంచించడం మానుకోవాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు తక్షణమే ఉద్యోగాల భర్తీ చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మద్దోజు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి నిరుద్యోగులకు ఆకాశమే హద్దుగా వాగ్దానాలు చేసి, గద్దెనెక్కిన తర్వాత వాటిని గాలికొది లేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో, ప్రకటించిన విధంగా నిరుద్యోగ భృతిని అందించడంలో పాలకులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. హక్కుల సాధన కోసం నిరుద్యోగ యువత అంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాలు ఇప్పటికైనా మొండి వైఖరి వీడాలని ఆయన హితవు చెప్పారు. లేనిపక్షంలో యువతను సంఘటితం చేసి మరింతగా ఉధృత పోరాటాలతో ప్రభుత్వాల మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బాలిన కృష్ణంరాజు పాల్గొన్నారు.

## నేటి నుండి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

ఈనెల 20వ తేదీ నుంచి కాకతీయ యూనివర్సిటీ నిర్వహించే డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ బీఏ(ఎల్) 2, 4, 5, 6వ సెమిస్టర్ల పరీక్షలు ప్రారంభమవుతాయని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాస రావు ఆదివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులకు తెలిపారు. రెండ ్వ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 20 నుంచి అదే విధంగా, నాలుగవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 21 నుంచి ప్రారంభమవుతాయని అన్నారు. నాలుగవ, ఆరవ సెమిస్టర్ల పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకొని ముందుగానే పరీక్షల కేంద్రానికి చేరుకోవాలని వారు చెప్పారు.

## ఏపూరి నీలమ్మ మృతదేహానికి నివాళులర్పించిన సర్పంచ్ అచ్చమ్మ

*కామేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ పరిధిలోని జింకల బంజర గ్రా మానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఏపూరి సుధాకర్ మాతృమూర్తి ఏపూరి నీలమ్మ మృతి చెందడంతో ఆమె మృత దేహంపై పూలమాలవేసి సర్పంచ్ అరెం అచ్చమ్మ ఆదివారం నివాళులర్పించారు.

# రెక్కల కష్టం.. అడుగడుగునా దోపిడీనే ...?

**మొక్కజొన్న రైతులపై కమిషన్ల దందా...?**

**గందరగోళంగా వ్యవసాయశాఖ, సొసైటీల పనితీరు..?**

**దొడ్డిదారిలో గన్నీ సంచులు తరలుతున్నట్లు ఆరోపణలు.**

**.లారీలు కేటాయింపుల్లో అధికారులు ఇష్టారాజ్యం...!**

**అదేంటని అడిగితే రైతులే తెచ్చుకోవాలట...**

**రైతులు ఆందోళన చేసినా పట్టించుకోరు,..**

*కొణిజర్ల ఏప్రిల్ 19(ప్రభాత వార్త :*

ప్రజా ప్రభుత్వంలోనూ..రైతన్న పండించిన రెక్కల కష్టంపై అడుగడుగునా, దోపిడీ జరుగుతున్నా.. అడ్డుకోవాల్సిన వ్యవసాయ శాఖ, సొసైటీల అధికారు గందరగోళం సృష్టించి మామూళ్ళ పర్వానికి తెరాలేపి,దొడ్డి దారిలో దళారీలకు కొమ్ము కాస్తూ..కమిషన్ల దందాతో రైతన్నను నిలువున దోచుకొని కాసులు పోగేసుకున్న కొణిజర్ల మండల వ్యవసాయ శాఖ,అనుబంధ సొసైటీలో కొందరు అధికారుల అవినీతి బాగోతంపై రైతులు ముక్త కంఠంతో విమర్శిస్తున్నా.. ఉన్నతాధికారులు చోద్యం చూస్తూ షరా మాములే అన్నట్లు వ్యవహరించడం గమనార్హం.. ఈ సజన్లో మొక్కజొన్న రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చి, పంట చేతికొచ్చినా ప్రభుత్వానికి అమ్ముకుందామంటే రైతన్నకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదన్నట్లుంది. మక్క పంట కల్లాల్లో ఎండినా కాటాలు వేయాలంటే గన్నీ బస్తాలు దొరకని దుస్థితి. మరోపక్క ఇదే బస్తాలు మాత్రం దొడ్డిదారుల్లో దళారులకు తరులుతున్నాయనేది రైతుల బహిరంగ విమర్శ చేస్తున్నారు. అదీ కాక వ్యవసాయ శాఖలో కొందరు అధికారులు, నాయకుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తూ దళారీలు కొన్న మొక్కజొన్న పంటను..రైతులకంటే ముందుగానే సొసైటీ కొనుగోలు కేంద్రాల ద్వారా లారీల్లో తరలించి దర్జాగా సొమ్ము చేసుంటూ ఉన్నా.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడున్నట్లో అర్థం కాని స్థితి.మరో ప్రక్క అదో ఇదో తిప్పలు పడి రైతులే బస్తాలు కొనుక్కొని సొంతంగా కాటాలు వేసుకున్నా లారీలు దొరకని దుస్థితి దాపరించింది.అటు అధికారులు మాత్రం ఉన్న లారీలు మిల్లర్ల దగ్గర అన్లోడ్ కాలేదు.. వస్తే పంపుతాం.. లేదంటే మీరే తెచ్చుకోండని రైతులకు తేల్చి చెప్పడంతో అయోమయంలో పడవలసిన దుస్థితి ఏర్పడింది. కాగా ఇట్టి లారీలు కూడా కొందరు నాయకులు అండదండలకు అధికారులు తలొగ్గి వారు చెప్పిన వారికే లారీలు పంపి, పేద వర్గాల రైతులకు తెడ్డు చూపుతున్నారని రైతుల విమర్శ. అదీ కాకుండా కాటాలు వేసిన మొక్కజొన్న బస్తాలు లారీల్లో తరలించాలంటే వెయిటింగ్ చార్జీ పేరుతో ఒక్కో బస్తాకు పది రూపాయలు చొప్పున కమీషన్లు వసూలు చేస్తూ లక్షలు దోచుకుంటున్నా.. సంబందించిన అధికారుల పర్యవేక్షణ కాదు కదా పట్టించుకున్న పాపాన పోవడం లేదు ..ఇలా అడుగడుగునా వ్యవసాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా కొందరు అధికారులు వ్యవహరిస్తూ వారి అండదండలతో దళారీ రాజ్యం అడుగడుగునా రెచ్చిపోతూ రైతు కరెక్కల కష్టాన్ని నిలువునా దోచుకుంటున్నారని రైతులు ముక్త కంఠంతో ఆరోపిస్తున్నా కూడా చెర్యల నోచుకోని దుస్థితి దైన్యంగా మారింది.అటు వ్యవసాయ శాఖ ముందస్తు అంచనా లేకపోవడమే ఇంతటి ఇబ్బంది గల ప్రధాన కారణం. సంబంధిత వ్యవసాయ శాఖ ఉన్నతాది .కారులు తక్షణమే స్పందించి, సొసైటీలో దళారీల అగడాలను అరికట్టి.. రైతులకు సకాలంలో గన్నీ సంచులు, లారీల సమాకూర్చేలా పటిష్ట చెర్యలు చేయట్టి ,ఆదుకొవాలని రైతులు కోరుతున్నారు.






## వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు పాల్గొనాలి

*కొత్తగూడ, ఏప్రిల్ 19, ప్రభాత వార్త*



రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా పథకం కింద అందించే రెండో విడత ఆర్థిక సహాయాన్ని నేడు ప్రభుత్వం విడుదల చేయనుందని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా కాటారం వేదికగా నాస్తూర్‌పల్లిలో నిర్వహించనున్న బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సమక్షంలో ఈ నిధులను అధికారికంగా విడుదల చేయనున్నారని, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్ర మాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నందున కార్యక్రమానికి రైతులు, అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

## బహిరంగ సభకు తరలి రావాలి

*కేసముద్రం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

ఈనెల 25న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ జాగృతి జిల్లా నాయకులుగిరగాని శ్యాంసుందర్ గౌడ్ కోరారు. ఎక్కడ అన్యాయం జరుగుతే అక్కడ జాగృతి ఉంటుందన్నారు. 25న ఉదయం కేసముద్రంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి బస్సు బయలుదేరుతుందని అందరూ రావాలాన్నారు. హైదరాబాద్ మేడ్చల్ లో జరిగే ఈ సభకి మండలంలోని ఉద్యమకారులు విద్యార్థి నాయకులు యూత్ నాయకులు అందరూ వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి నాయకులు కూడా రావాలని కోరారు.

# వేసవి తాపానికి..రాగి అంబలి.

**పోషకాల నిధి..రాగి జావ.**

**శరీరానికి చల్లదనం ఇస్తూ..దాహాన్ని తగ్గిస్తుంది.**

**ఐరన్ పెంచి రక్తహీనతను తగ్గిస్తుంది.**

**పిల్లలకు శక్తి.. బలం అందిస్తుంది.**

**బరువు తగ్గడంలో సహాయ పడుతుంది.**

**మధుమేహం(షుగర్) నియంత్రణకు ఉపయోగపడుతుంది.**

**రక్తపోటు నియంత్రణలో సహాయం.**

**కొలెస్ట్రాల్ తగ్గించి..**

**గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.**

*ఏన్కూరు,ఏప్రిల్ 19, ప్రభాత వార్త :*

ఎండా కాలంలో సూర్యుడి వేడి దెబ్బకి మన శరీరం అల్లాడిపోతుంది.సమ్మర్ లో శరీరాన్ని లోపల నుంచి చల్ల బరిచే సాంప్రదాయ వంటకాలను ఆశ్రయిం చడం మన భారతీయ ఇళ్లలో అనాదిగా వస్తున్న ఆచారం..ఈ వేసవిలో మి మ్మల్ని చల్లగా ఉంచడమే కాకుండా..ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిం చే అద్భుతమైన పానీయం రాగి అంబలి.ఎండా కాలం వచ్చిందంటే చాలా మంది రకరకాల చల్లని పానీయాలు..జ్యూసులు..బట్టర్ మిల్క్..లస్సీలు..తా గుతూ..దాహాన్ని తీర్చుకుంటారు.అయితే ఆరోగ్యం పై శ్రద్ధ ఉన్నవారు మా త్రం..సంప్రదాయ పానియ మైన రాగి అంబలిని ఎంపిక చేసుకుంటారు.వేస విలో శరీరానికి చల్లదనాన్ని అందించే అంబలి మించిన..ఆరోగ్యకర పానీయ ము లేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.ధాన్యాలలో శ్రేష్టమైన రాగులను ఎండబెట్టి..మెత్తగా దంచినా పొడిని నీళ్ల లో వేసి బాగా మరిగించి..జారుగాత యారు చేసే జావనే అంబలి అంటారు.మొలకెత్తిన రాగులతో అంబలి చేస్తేమ రింత పోషక విలువలు లభిస్తాయి.రుచికి అనుగుణంగా..జీడి పప్పు..వేరు శ నగలు..కిస్మిస్..జాజికాయ వంటి పదార్థములు కలుపుకోవచ్చు.లేకపోతే ఉ ప్పు..కారం వేసి సాదాసీ దాగా తీసుకోవడం మరింత ఆరోగ్యదాయకం.

**రాగి అంబలి తాగితే లాభాలు..**

వేసవిలో ప్రతిరోజు రాగి అంబలి తీసుకుంటే..శరీరానికి చల్లదనం పెరిగి..ఐర న్ శాతం పెరుగుతుంది.రక్తహీనత స మస్యను తగ్గించడంలో రాగులు కీలక పాత్ర పోషి స్తాయి. ఎదుగుతున్న పిల్లలకు శక్తి..బలం అందిస్తుంది..ఆకలి ని యంత్రణతో బరువు తగ్గడంలో



సహాయపడుతుంది.అలసటను తగ్గించి శ రీర దృఢత్వాన్ని పెంచుతుంది.క్రమం తప్పకుండా తీసుకుంటే..వృద్ధాప్య ప్ర భావాలు ఆలస్యమవుతాయి.పలు వ్యాధులకు ఉపశమనం రక్తపోటు..మ ధుమేహం..నియంత్రణలో ఉండేందుకు దోహదపడుతుంది.అధిక వేడి..నీర సం వంటి సమస్యలను తగ్గిస్తుంది.స్థూలకాయం తగ్గించడంలో సహాయకా రి..కొలెస్ట్రాల్ తగ్గించడంలో ఉపయోగకరం..శరీరానికి బలం..పుష్టి అంది స్తుంది.

**రాగి అంబలి తాగితే..**

1.రక్తపోటు..షుగర్ వ్యాధి ఉన్నవారు అంబలి తాగితే నియంత్రణలోకి వస్తా యి.2.రక్తస్రావంతో ఇబ్బంది పడుతున్న వారు తాగితే రక్తం గడ్డ కట్టుకుంటుం ది.3.నీరసంతో క్షీ ణించిన వారికి..అమితమైన వేడితో బాధపడుతున్న వారికి అంబలి చాలా ఉపయోగకరం.4.స్థూల కాయం సమస్యతో ఇబ్బంది పడే వా రు..ప్రతిరోజు ఉదయం రాగి అంబలి త్రాగడం శ్రేయస్కరం.5.బలకారంగా వీ ర్య పుష్టిని ఇచ్చేదిగా రాగి అంబలి మేలు చేస్తుంది.6.కొలెస్ట్రాల్ తగ్గించేందు కు అధిక బరువును తగ్గించేందుకు రాగులు ఎంతగానో ఉపయోగపడతా యి.వైద్యుల సూచన..ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి.డాక్టర్ బాలకృష్ణ. వేసవిలో ఎక్కువగా అలసిపోతుంటాము.చిన్న పని చేసిన నీరసం వచ్చే స్తుంటుంది..పూర్వం మన పెద్దలు..రాగి వంటకాలను ఎక్కువగా తీసుకునే వారు.రాగుల లో అనేక పోషకాలు ఉంటాయి.

**వేసవి లో రాగి అంబలి తాగడం వల్ల..**

దాహం తీరడమే కాకుండా శరీరానికి కావలసిన పోషకాలు..అందు తాయి.చిన్న.. పెద్ద..తేడా లేకుండా ప్రతి ఒక్కరు దీనిని ఆహారంలో భాగం చే సుకోవాలి. వేసవి తాపాన్ని తరిమికొట్టేందుకు రాగి అంబలి అత్యుత్తమ పా నీయం మని..ముఖ్యంగా డయాబెటిస్..బరువు నియంత్రణలో రాగులు



ఎం తో ఉపయోగపడ తాయని వైద్యాధికారి బాలకృష్ణ తెలిపారు. సంప్రదాయ ఆ హార పద్ధతుల్లో భా గమైన రాగి అంబలి..వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడే సహ జమైన పానీయమని..ఇది వేసవి కాలంలో మంచి సంజీవనిగా పని చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు

# ప్లాస్టిక్ నిషేధిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి ఏప్రిల్19 ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని ఓసిటీ కాలనీలో నిర్వహించిన"క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఏడవ విడతలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని కాలనీవాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల చరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు శుభ్రత పరిశుభ్రత,వైద్య ఆరోగ్యం,ఆరైవ్ ఆలైవ్ పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఓ సిటీ లో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నిర్మూలన, పచ్చదనంపై అవగాహన కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని కొనసాగించాలని కోరారు. వ్యవసాయంలో



కాకుండా పెరటి తోట కూరగాయల పెంపకం లో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, స్వచ్ఛమైన కూరగాయల ను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా పచ్చదనం, ప్లాస్టిక్ నిర్మూలనపై ఓసిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు.

అనంతరం కాలనీ వాసులకు బట్ట సంచులను పంపిణీ చేశారు. ఓ సిటిని ఆదర్శ, ఆరోగ్యవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి కృషి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బోబ్బల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బజ్జురి వేణుగోపాల్, ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మారెడ్డి, డిపిఆర్ఓ ప్రేమలత, శానిటరీ ఇన్స్పెక్టర్ భూమయ్య, మున్సిపల్ సిబ్బంది, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు పాస్ కాకపోవడం బీజేపీ ప్రభుత్వ వైఫల్యం

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఆయూబ్

**వరంగల్ సిటి ఏప్రిల్19 ప్రభాతవార్త**

పార్లమెంటు లో మహిళ బిల్లు పాస్ కాకపోవడానికి బిజెపి పార్టీ వైఫల్యం అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆయూబ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యం తో పాటు ఆ ప్రభుత్వం నిరక్ష ్యం, విఫలమైన నడవడికల కారణంగా జరిగిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయుబ్ మాట్లాడుతూ, మహిళల హక్కుల కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్న మహిళా ఉద్యమకారుల స్వప్నాన్ని కొంతమంది రాజకీయ నేతలు నిరక్ష ్యం చేయడం విచారకరం అన్నారు. మహిళా బిల్లు



పార్లమెంట్ లో పాస్ చేయకుండా, బీజేపీ ప్రభుత్వం దేశంలో మహిళలపై వివక్ష చూపుతున్నదని తెలిపారు. ఈ విధంగా మహిళల మీద జరుగుతున్న ఈ అప్రజాస్వామిక చర్యను మనం నిరసించాలని హెచ్చరించారు. అదే సమయంలో, ఆయూబ్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే మహిళల సంక్షేమం, స్వతంత్రత కోసం పోరాడుతున్న పార్టీ అని అన్నారు. మా పార్టీ తరచుగా మహిళా రిజర్వేషన్ కోసం ఉద్యమాలు నిర్వహించాము అని గుర్తు చేశారు. అయితే, బీజేపీ ప్రభుత్వం మాత్రం దీనిని అనుసరించడంలో విఫలమైంది అని చెప్పారు. ప్రస్తుతం, దేశంలో మహిళల భద్రత, అవగాహన పై తీవ్ర చర్చలు జరుగుతున్నప్పటికీ, ఈ బిల్లు పాస్ కాకపోవడం ప్రజల ఆశలు పోతున్నట్లు ఆయూబ్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే మహిళల కోసం 2023లో కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు సత్యం పోషణ వెంకన్న, అధ్యక్షులు మాధవ రెడ్డి, గీసుకొండ మండల అధ్యక్షుడు శీను, మూడో డివిజన్ కార్పొరేటర్ షిబారాణి అనిల్, కోదాటి అనీల్, గిన్నారం రాజు, తాజమూర్ ఖాన్, కమాలుద్దీన్, దినేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు

# జేపీసీ ఆధ్వర్యంలో వరంగల్ I డిపో ముందు సమ్మె సన్నాహక సమావేశం

## భారీ ఎత్తున హాజరైన కార్మికులు

**ఏప్రిల్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సమ్మె సన్నాక కార్యక్రమంలో భాగంగా హనంకొండ బస్టాండ్ ఆవరణలో వరంగల్ 1 డిపో ముందు రీజియన్ జెపిసి ఆధ్వర్యంలో సమ్మె సన్నాహక సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జేపీసీ చైర్మన్ ఈదురు వెంకన్న వైస్ చైర్మన్ థామస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా థామస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో 22 ఏప్రిల్ 2026 ఉదయం మొదటి బస్సు నుండి కార్మికులమంతా సమ్మెకు వెళ్తామని, గత రెండు సంవత్సరాల నుండి మీరు మేనిఫెస్టోలలో ఇచ్చిన హామీల అమలు చేయాలని ముఖ్యమంత్రిని మరియు రమణా శాఖ మంత్రిని కలిసిన పట్టించుకోని పక్షంలో జేపీసీగా ఏర్పడి సమ్మె నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని, లేబర్ కమిషనర్ చర్చలకు పిలిచిన మేనేజ్మెంట్ గాని ప్రభుత్వం తరపున గాని ఎవరు రాలేదని.... తప్పని పరిస్థితిలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన మహాలక్షి ్మ పథకాన్ని మా ఆర్టీసీ కార్మికులు అధిక పని భారమైన కూడా డ్యూటీలు చేస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం




స్పందించి మా డిమాండ్ల నెరవేర్చాలని... లేనిపక్షంలో సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. జేపీసీ చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ మేము జేపీసీ ఏర్పాటు మా డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె నోటీస్ ఇస్తే, సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ఆర్టీసీ అధికారులతో కార్మికుల సమ్మెకు వెళ్ళవద్దని హెచ్చరింప చేస్తున్నారని, ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో... డిపోలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం తీవ్ర అన్యాయమని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇచ్చిన పక్షంలో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయనేది మా బావనని, ఆర్టీసీ లో రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో ఉద్యోగాలు కల్పించాలన, ప్రజలకు మెరుగైన ప్రయాణ సదుపాయాలు కల్పించాలని అన్నారు. కొందరు యూనియన్ నాయకులు సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, వారికి కార్మికులంతా తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్ల నెరవేర్చాలని, మమ్మల్ని సమ్మె వైపు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ జేపీసీ నాయకులు.... ఎం. శ్రీనివాస్, సిహెచ్. యాక స్వామి, జి.ఎస్. పాని, టి. శ్రీనివాస్, వరంగల్ 1 డిపో నుండి... మండరాజు, బాలరాజు, పోతరాజు రమేష్, ఎండి వలీధర్, రమేష్, వరంగల్ టు డిపో నుండి.... వి. సి. కుమార్, ఎం రవీందర్, పి రవీందర్, బి.ఆర్. కుమార్, అర్చన, కల్పన, నవత, ఉమారాణి, రంజిత్..... హనుమకొండ డిపో నుండి బి ఎన్ చారి, రంగు శ్రీధర్, మహేందర్, వెంగళరావు, కొంగ కవిత, శ్రవణ, కవిత , సుమతి... సుమారు 300 మంది కార్మికులు పాల్గొన్నారు.

# వెంకట్రాంపురం ఆర్ అండ్ బీ రోడ్డుకు మోక్షం ఎప్పుడో....!

**బయ్యారం, ప్రభాతవార్త, ఏప్రిల్ 19.**




బయ్యారం మండలంలో శోక్ల తండ నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం వరకు బీటీ రోడ్డు నిర్మాణం మొదలుపెట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ పూర్తి కావడంతో బాటసారిలు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి వాహనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికార పార్టీ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు మరమ్మత్తులు చేయని యెడల రోడ్డుకు అడ్డంగా జేసిబితో కందకు తవ్వి నిరసన వ్యక్తం చేస్తామని వెంకట్రాంపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్ అండ్ బి ఏఈ అనిల్ ను వివరణ కోరగా సదరు కాంట్రాక్టర్ స్పందించడం లేదన్నారు. ప్రజలు మాత్రం ఇబ్బందులకు గురవుతున్నట్లు మా దృష్టికీ వచ్చిందని తెలిపారు.

# డ్రైనేజ్ కాలువలో కరెంటు స్తంభం

## - ప్రమాద ఘంటికలు మోగిస్తున్న నిరక్ష్యం

**మరిపెడ, ఏప్రిల్ 19:**



మరిపెడ పట్టణంలోని సీతారాంపురం నాలుగో వార్డులో డ్రైనేజ్ కాలువ మధ్యలో ఏర్పాటు చేసిన కరెంటు స్తంభం స్థానికులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పాతబడిన ఈ స్తంభం గాలివానల సమయంలో ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నపాటి నిరక్ష ్యం పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశముందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను స్థానికులు మున్సిపల్ చైర్పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వార్డు కౌన్సిలర్ మెరుగు రాము వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఆదివారం విద్యుత్ శాఖ లైన్స్పెక్టర్ యాకుబ్ అలీ సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి స్తంభం పరిస్థితిని అంచనా వేశారు. ఇదే సమయంలో నాలుగో వార్డులో పగటిపూట కూడా వీధి దీపాలు వెలుగుతున్న అంశంపై కౌన్సిలర్ మెరుగు రాము తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "పగలు కూడా లైట్లు ఎందుకు వెలుగుతున్నాయి?" అంటూ విద్యుత్ అధికారులను నిలదీశారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఉదయం సమయాల్లో వీధి దీపాలను ఆపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రైనేజ్ కాలువలో ఉన్న కరెంటు స్తంభాన్ని తక్షణమే తొలగించి, సరైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యమైతే ప్రమాదాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఈ పరిశీలనలో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము, మైనార్టీ నాయకుడు యాకుబ్ పాషా, లైన్స్పెక్టర్ యాకుబ్ అలీతో పాటు విద్యుత్ శాఖ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరిపెడ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఐపీఎస్ఈ 2026 ప్రత్యేక తరగతులు ప్రారంభం

**మరిపెడ, ఏప్రిల్ 19;ప్రభాత వార్త ;**



మరిపెడ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో రాబోయే ఐపీఎస్ఈ (అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ) - 2026 పరీక్షలలో విద్యార్థుల పనితీరును మెరుగుపరచడానికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఫెయిలైన మొదటి మరియు రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం 13042026 నుండి ఈ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయి. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యే వరకు ఈ ప్రత్యేక బోధన కొనసాగనుంది. అలాగే విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేశారు. కాబట్టి అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ విద్యా ప్రగతిని మెరుగుపరుచుకోవాలని కళాశాల నిర్వాహకులు సూచించారు.